## కేతకిలో ఉగ్రం సినిమా రైటర్ పూజలు

**జహీరాబాద్/ఝరాసంగం, మే 2, ప్రభాతవార్త:** ఈనెల 5వ తేదీన విడుదల కానున్న ఉగ్రం సినిమా విజయవంతంగా నడవాలని వేడుకుంటూ సినిమా రైటర్ తూము వెంకట్ బృందసభ్యులతో మంగళవారం ఝరాసంగంలోని శ్రీకేతకి సంగమేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలు పూర్తి చేసుకున్న రైటర్ తన బృంధం సభ్యులతో జహీరాబాద్ పట్టణంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సినిమా రైటర్ తూము వెంకట్ మాట్లాడుతూ జహీరాబాద్ పట్టణానికి చెందిన తాను సినిమాలపై మక్కువతో అసిస్టెంట్ డైరెక్టరుగా పని చేశానని, ఉగ్ర సినిమాకు కథను తానే రాశానని పేర్కొన్నారు. గతంలో పరుచూరి బ్రదర్స్ వద్ద అసిస్టెంట్ డైరెక్టరుగా పని చేశారని గుర్తు చేశారు. సమాజంలో తప్పిపోయిన బాలబాలికల గురించి ఈ సినిమాలో కథను రాశానన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉగ్ర సినిమా ఈ నెల 5న విడుదల అవుతోందని, సంగమేశ్వర స్వామి కృపతో సినిమా విజయవంతంగా నడుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ నామా రవికిరణ్, మాధవరెడ్డి, బాలాగౌడ్, పరమేశ్వర్‌రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### -ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతా లక్ష్మారెడ్డి

**వెల్దుర్తి, మే2 ప్రభాతవార్త:** ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మాసాయిపేటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. రైతు ఖాతాలోనే డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు.వర్షాలు కురుస్తున్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. అలాగే పీఏసీఎస్ కాంప్లెక్స్ స్థలానికి భూమిపూ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ అనంత రెడ్డి, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, ఎంపీటీసీ నవనీత శ్రీనివాస్, సోని, సర్పంచి మధుసూదన్‌రెడ్డి, శివ్వంపేట పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, రామాంతాపూర్ తండా సర్పంచి గోపి, తహశీల్దార్ మాలతి, మాజీ ఎంపీటీసీ సిద్ధిరాములుగౌడ్, బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.



ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

## 5న బీట్ ఆఫీసర్ల వసతి గృహాలు ప్రారంభం

### జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జిల్లా కలెక్టరేట్ సముదాయం సమీపంలో ఆక్సిజన్ పార్క్‌లో హరిత నిధి కింద ఏర్పాటు చేసిన నర్సరీ, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల వసతి గృహాలను ఈనెల 5 ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించనుండడంతో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రారంభోత్సవ ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. నర్సరిలో చూడడానికి అందంగా కనిపించేలా పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం మంత్రి నిర్వహించే సభ ఏర్పాట్లను పరిశీలించారు. అందరికీ భోజనం ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలన్నారు. ఆయన వెంట డిఎస్ఓ శ్రీనివాస్, డిఎం అండ్ హెచ్ఓ కాశీనాథ్, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, మంత్రి ఓఎస్‌డీ బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

### జీవో 58,59 భూ క్రమబద్ధీకరణకు మరో నెల రోజులు గడువు...

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

జీవో 58,59 భూ క్రమబద్దీకరణకు మరో నెల రోజులు గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో జీవో నంబరు 58,59 ద్వారా పేదల ఇళ్ల స్థలాల క్రమబద్దీకరణకు ఈనెల 2 నుంచి 31వరకు దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందన్నారు. ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ కోసం సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో మీ సేవా ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం 58,59 ప్రభుత్వ అక్రమిత భూములలో ఇళ్లు నిర్మించుకున్న పేదల ఇండ్ల స్థలాలను క్రమబద్దీకరణ చేసి హక్కులను కల్పించాలని మరో నెల గడువు ఇవ్వడం జరిగిందని అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## జహీరాబాద్‌లో రేవంత్‌రెడ్డికి ఘన స్వాగతం



జహీరాబాద్‌లో రేవంత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ శ్రేణులు

**జహీరాబాద్, మే 2, ప్రభాతవార్త:** కర్ణాటకలో ఈ నెల 10వ తేదీన కొనసాగనున్న శాసనసభ ఎన్నికలను పురస్కరించుకుని ప్రచారం చేసేందుకు జహీరాబాద్ మాజీ ఎంపి సురేష్‌షెట్కార్‌తో వెళుతున్న టిపిసిసి అధ్యక్షులు ఎనముల రేవంత్‌రెడ్డిని జహీరాబాద్ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. కర్ణాటకలోని బీదర్ పట్టణానికి వెళుతున్న రేవంత్‌రెడ్డిని ఉదయం నాయకులు ఘనంగా స్వాగతం పలికి పార్టీ కండువాలు కప్పి పట్టణంలోని ఎంపిపి గిరిధర్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో అల్పాహారం తీసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, మండల అధ్యక్షులు పి నరసింహారెడ్డి, ఝరాసంగం మండల అధ్యక్షులు హనుమంతరావు పాటిల్, మొగుడంపల్లి ఎంపిపి అధ్యక్షులు ప్రియాంక గుండారెడ్డి, నాయకులు కొత్తపల్లి భాస్కర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ తాహెరా బేగం, ఎన్ఎస్‌యుఐ నాయకులు నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మతల్లి తొలి వార్షికోత్సవం



పోచమ్మ ఆలయం వార్షికోత్సవంలో పాల్గొన్న దామోదర్ రాజనర్సింహ

**పుల్కల్, మే 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని శ్రీపోచమ్మ తల్లి ఆలయ తొలి వార్షికోత్సవాన్ని భక్తులు ఘనంగా కొనసాగుతున్నాయి. రెండు రోజులుగా ఆలయలో వార్షికోత్సవ పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.మంగళవారం గ్రామస్థులు అమ్మవారికి బోనాల సమర్పించి పూజలు నిర్వహించారు. మంగళవారం ఆలయానికి ఉమ్మడి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరు కాగా ఆలయ ఉత్సవ కమిటి నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలుకాగా ఆలయంలో అమ్మవారికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో పుల్కల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు బుచ్చమల్ల ఉదయ్, మాజీ ఎంపిపి ఉపాధ్యక్షులు మాణిక్యం, నాయకులు లక్ష్మారెడ్డి, బోయిన్ శ్రీనివాస్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షులు ఇమ్రాన్, సాజిద్, ప్రశాంత్, నాగేష్, మాణిక్యం, ఇంతియాజ్ పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న అసిస్టెంట్ కమిషనర్

**పాపన్నపేట, మే 2, ప్రభాతవార్త:** మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయాన్ని మంగళవారం దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ శివరాజ్ దర్శించుకున్నారు. ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా శివరాజ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ మర్యాదలతో శివరాజ్‌ను ఘనంగా సన్మానించి తీర్ధ ప్రసాదాలు అందచేశారు.



ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న కమిషనర్

# బాధితులకు న్యాయ సహాయం అందిస్తున్నాం

### మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**మెదక్ అర్బన్, మే2 ప్రభాతవార్త:**

ఆపదలో ఉన్నవారిని రక్షించి తీసుకువచ్చిన బాధితులకు సఖి కేంద్రం ద్వారా కౌన్సిలింగ్ అందించడంతో పోలీసు, న్యాయ సహాయం అందిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలో స్వాడ్ ఎన్‌జీఓ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి కేంద్రాన్ని జిల్లా మహిళా, శిశు సంక్షేమాధికారి బ్రహ్మాజీతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహిస్తున్న పలు రికార్డులను పరిశీలించి పక్కాగా నిర్వహిస్తుండటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. రక్షించి కేంద్రానికి తీసుకువచ్చిన బాధితులకు వెంటనే కాస్మటిక్స్, బట్టలు తదితర కిట్లను అందించడంతో పాటు వైద్య సహాయం అందించాలని సూచించారు. కేంద్రం ద్వారా గృహ హింస, వరకట్న వేధింపులు, పనిచేసే చోటే వేధింపులు, పటిష్ట చర్యలు తీసుకుంటూ బాధితులకు సహాయం అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా రక్షించిన బాధితులకు కేంద్రంలో తాత్కాలిక వసతి కల్పిస్తూ అవసరమైన పోలీసు, ఉచిత న్యాయ సహాయం అందించడంతో పాటు సామాజిక కౌన్సిలర్ల ద్వారా మానసికంగా ధైర్యంగా ఉండేలా కౌన్సిలింగ్ ఇస్తున్నామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు సఖి కేంద్రానికి వచ్చిన 833 కేసుల్లో 734 కేసులను పరిష్కరించామని, మరో 99 కేసులు పురోగతిలో ఉన్నాయని, వాటిపై సత్వర న్యాయం జరిగేలా చూడాలని కేంద్రం నిర్వాహకులకు సూచించారు. కేంద్రానికి వచ్చిన లీగల్ కేసులు త్వరితగతిన పరిష్కరించాలన్నారు. సమాజంలో బాలికలు, స్త్రీలపై జరిగే హింసను ఆపుదాం.. వారికి అండగా ఉందామని అన్నారు. మహిళలు ఆపద సమయంలో 181 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేసి రక్షణ, సలహా పొందాలని కలెక్టర్ అన్నారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న సఖి కేంద్రం భవన నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యతతో పనిచేయాలని, మే నెలాఖరులు నాటికి పనులు పూర్తి ప్రారంభానికి సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్వాడ్ స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి శివకుమారి, పంచాయతీ రాజ్ ఈఈ సత్యనారాయణరెడ్డి, డిప్యూటీ ఈఈ పాండురంగారావు తదితరులు పాల్గొన్నారు.





సఖి కేంద్రం నిర్వాహకులతో మాట్లాడుతున్న కలెక్టర్ రాజర్షిషా



వినతులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

## 'మీ కోసం'కు చక్కటి స్పందన..

### తరలి వచ్చిన జనం

**మెదక్ అర్బన్, మే2 ప్రభాతవార్త:** నియోజకవర్గ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ముందుంటున్నారు. సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి నెల 2, 16వ తేదీల్లో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అధికారులతో కలిసి క్యాంపు కార్యాలయంలో మీకోసం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమానికి ప్రజల నుంచి చక్కల స్పందన లభించింది. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఎమ్మెల్యేకు తమ సమస్యలను విన్నవించుకున్నారు. పింఛన్లు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు, రెవెన్యూకు సంబంధించిన సమస్యలు ప్రజలు ఎమ్మెల్యే పద్మదేవేందర్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. అర్హులైన అందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. మెదక్ మండలం మగ్దుంపూర్ గ్రామంలో కరెంట్ సమస్య చాలా ఉందని గ్రామస్థులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఆ గ్రామానికి ర్యాలమడుగు సబ్ స్టేషన్ నుండి త్రీఫేస్ ఇస్తున్నారని, సింగిల్ ఫేస్ కూచన్‌పల్లి సబ్ స్టేషన్ నుండి స్తున్నారని తెలియజేశారు. ఈ విధంగా ఇవ్వడం వల్ల పలు సమస్యలు ఎదుర్కోవాల్సి స్తుందని వివరించారు. లైన్‌మెన్‌కు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ శాఖ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. మిగతా సమస్యలను అక్కడే ఉన్న అధికారులతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలను పరిష్కరించారు. అదేవిధంగా హవేళిఘనపూర్ మండలం బూర్గుపల్లి గ్రామ సర్పంచి చెన్నాగౌడ్ వారి గ్రామానికి నర్సరీ కోసం స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వారి గ్రామంలో క్రీడా ప్రాంగణం ప్రక్కన ఒక ఐదు గుంటల స్థలం ఇప్పించాలని ఎమ్మెల్యేను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మెదక్ డీఎఫ్‌వోతో ఫోన్‌లో మాట్లాడి క్రీడా ప్రాంగణం ప్రక్కన స్థలం పరిశీలించి నర్సరీకి స్థలం కేటాయించాలని డీఎఫ్‌వోను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ అంజాగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు భీమరి కిషోర్, జయరాజ్, ఆర్‌కె. శ్రీనివాస్, మెదక్ ఎంపీపీ యమున జయరాంరెడ్డి, రైతుబంధు అధ్యక్షులు కిష్టయ్య, హవేళిఘనపూర్ మండలం జెడ్పీటీసీ సీహెచ్. సుజాత శ్రీనివాస్, తహశీల్దార్ నవీన్, మున్సిపల్ కమిషనర్ జానకిరామ్ సాగర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జహీరాబాద్‌కు సిపిఐ జాతీయ కార్యదర్శి రాక

**జహీరాబాద్, మే 2, ప్రభాతవార్త:** ఈ నెల 3వ తారీఖున సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావు, రాష్ట్ర నాయకులు ప్రకాష్‌రావులు హాజరవుతున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి జలాలుద్దీన్, డివిజన్ కార్యదర్శి కె నర్సింలులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పట్టణంలో ప్రజా పోరు జీపుయాత్ర ముగింపు సమావేశానికి ముఖ్య అతిథులుగా నారాయణ, సాంబశివరావు, ప్రకాశ్‌రావులు హాజరవుతున్నారని పేర్కొన్నారు. మధ్యాహ్నం 3 గంటలకు మీడియా సమావేశంలో పాల్గొంటారన్నారు.

## శివ్వంపేట మండలంలో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

**శివ్వంపేట, మే 2 ప్రభాతవార్త:** మండలంలో మంగళవారం నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పర్యటించారు. గత మూడు నాలుగు రోజులుగా మండలంలో తీవ్రంగా వడగండ్ల వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. దీంట్లో భాగంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మండలంలోని బిక్యా తండా, సీతారాం తండా, రత్నాపూర్, తాళ్లపల్లి తండా, పిల్లుట్ల, పాంబండ తదితర గ్రామాల్లో ఆయన పర్యటిస్తూ వర్షాలతో నష్టపోయిన పంటలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. వివిధ గ్రామాల్లో వడగండ్ల వానతో చేతికొచ్చిన వరి తదితర పంటలు నష్టపోయాయని వరి నాళ్లను చూపిస్తూ రైతులందరూ ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత శాఖ అధికారులతో పంట నష్టాలపై అంచనా వేయించి ప్రభుత్వం తరపున సహాయం అందేలా చూస్తానని మదన్‌రెడ్డి హామీ ఇచ్చారు. అధైర్య పడవద్దని, తెలంగాణ ప్రభుత్వం అండగా ఉంటుందని ధైర్యం కల్పించారు. రైతుల సంక్షేమం దృష్ట్యా వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా ప్రభుత్వ యంత్రాంగం వివరాలు సేకరిస్తుందని ఆయన గుర్తు చేశారు. ఎటువంటి పంటలైన నష్టాలు జరిగినట్లు ధృవీకరిస్తే తప్పకుండా న్యాయం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వెంట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ చింతల వెంకట్రామిరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, స్థానిక తహశీల్దార్ శ్రీనివాస్‌చారి, వ్యవసాయ శాఖ ఏడీఏ సురేఖ, మండల వ్యవసాయ శాఖ అధికారి లావణ్య, సర్పంచులు సోని రవినాయక్, చెన్నానాయక్, పెద్దపులి రవి, గైనిబైటి శ్రీనివాస్‌గౌడ్, నాయకులు పైడి శ్రీధర్‌గుప్త, మర్రి మహేందర్‌రెడ్డి, శ్రీశైలం యాదవ్, చింత స్వామి, బుర్ర అంజాగౌడ్, సిల్వేరు వీరేశం, మండల కోఆప్షన్ సభ్యులు లాయక్, బీసీ సెల్ అధ్యక్షులు జి. శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



పంటలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అధికారులు, ప్రజాప్రతినిధులు



దీక్ష శిబిరంలో మాట్లాడుతున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

### ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రాజీనామా చేస్తేనే....

## రామాయంపేట రెవెన్యూ డివిజన్ సాధ్యం

### మెదక్ డీసీసీ అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**రామాయంపేట మున్సిపాలిటీ, మే 2, ప్రభాతవార్త :**

రామాయంపేట రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు కావాలంటే మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రాజీనామా చేస్తేనే అది సాధ్యమవుతుందని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. మంగళవారం నాడు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ గత 37 రోజులుగా జేఏసీ ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షా శిబిరానికి చేరుకొని ఆయన సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ప్రజా సమస్యలను గాలికివదిలేసి ధనార్జనే ముఖ్యమని ముందుకు సాగుతున్నారన్నారు. రెండు పర్యాయాలు ఎమ్మెల్యే గా గెలిచి ఇక్కడి ప్రజల చిరకాల కోరికైన రెవెన్యూ డివిజన్ మాత్రం ఏర్పాటు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఒక వైపు రాష్ట్రంలో కొత్తగా రెవెన్యూ డివిజన్‌లు ఏర్పాటు చేస్తున్నా కూడా రామాయంపేటను మాత్రం రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయడం లేదన్నారు. గతంలో కూడా రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ అఖిలపక్షం ఆధ్వర్యంలో 184 రోజుల పాటు దీక్షలు నిర్వహించారని, నాడు మంత్రి హరీష్‌రావు రాష్ట్రంలో ఎక్కడ రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసినా, రామాయంపేటను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేస్తామని మాటిచ్చి తప్పారన్నారు. రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకోసం కాంగ్రెస్ పార్టీ పక్షాన రాబోయే 10 రోజుల్లో 2వేల మందితో పెద్దఎత్తున ర్యాలీ నిర్వహించి, వాంటావార్పు కార్యక్రమాన్ని చేపడతామన్నారు. అంతే కాకుండా వచ్చేనెలలో పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి పాదయాత్రలో రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటుపై ఆయనతో హామీ ఇప్పించే బాధ్యత నాదేనని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు చింతల యాదగిరి, 1వ వార్డు కౌన్సిలర్ బొర్ర అనిల్‌కుమార్, భైరం కుమార్, గావు భాస్కర్‌లతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో రైతుల అగం



అకాల వర్షంతో నేలకొరిగిన వరి పంట

**మిరుదొడ్డి, మే 2, ప్రభాతవార్త :** అకాల వర్షంతో రైతులు అగమవుతున్న పరిస్థితి నెలకొంది. ఈఏడు యాసంగి సీజన్‌లో అరుగాలం కష్టంచి పండించిన వరి పంట చేతికి అందినట్టే అంది వరుసగా కురుస్తున్న వడగండ్ల వర్షాలకు వరి పంట దెబ్బతినడంతో రైతులు ఏమి చేయలో తోచక అందోళన చెందుతున్నారు. అకాల వర్షాలతో వరి పంట మామిడి, కూరగాయల తోటలతో పాటు ఫౌల్ట్రిఫామ్‌లకు భారీ నష్టం వాటిల్లుతుంది. గాలి దూమరంతో పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలకు రోడ్ల కిరువైపులా ఉన్న చెట్లు నెలకొరగడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీనికి తోడు విద్యుత్ స్తంభాలు కూలిపోవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగి ప్రజలు అంధకారంలో కాలం వెల్లదీస్తున్నారు. గతంలో ఎన్నాడు లేని విధంగా వడగండ్ల వానలు కురువడంతో రైతులకు తిప్పలు తప్పడం లేదు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకవచ్చిన ధాన్యం తడిసిపోతుండంతో రైతులు తీవ్ర అవేదన చెందుతున్నారు. అకాల వర్షాలతో రైతుల పరిస్థితి మూలిగే నక్కపై తాటిపండు పడ్డ చందనంగా మారింది. ప్రభుత్వం స్పందించి అకాల వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులను అదుకోవాలని తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లించాలని కోరుతున్నారు.

## పాతూరులో గ్రామపంచాయతీకి తాళం



పాతూరు గ్రామపంచాయతీకి తాళం వేస్తున్న దృశ్యం

**మర్కుక్, మే 2 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని పాతూరు గ్రామ పంచాయతీ కార్యాలయానికి మంగళవారం సర్పంచ్ అరుణనర్సింలు తాళం వేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు సమ్మె చేస్తున్న నేపథ్యంలో వారికి మద్దతుగా సర్పంచ్ అరుణ నర్సింలు వార్డు సభ్యులతో కలిసి పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి నిరసనలో పాల్గొన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు తమ సంపూర్ణ పద్దతు తెలియజేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

## మంత్రి హరీష్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేత

**మర్కుక్, మే 2 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని శ్రీసంకట విమోచన హనుమాన్ దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి మంత్రి హరీష్‌రావు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిలను ఆహ్వానిస్తూ మంగళవారం బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఆలయ ట్రస్టు గౌరవ అధ్యక్షుడు అప్పాల మాధవశర్మ ఆహ్వానపత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కరుణాకర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీసంకట విమోచన హనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి మంత్రి, ఎంపిలు హాజరవుతామని తెలిపినట్లు చెప్పారు.కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్, ఆలయ ట్రస్టు అధ్యక్షుడు సాయిని మహేష్, ట్రస్టు సభ్యులు యావగారి సంతోష్ రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, అజయ్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



మంత్రి హరీష్‌రావుకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

# నఖిలీ ధృవపత్రాలతో పట్టా మార్పిడి

**సంగారెడ్డి బ్యూరో, మే 2,ప్రభాతవార్త:**

రెవెన్యూశాఖలో నెలకొన్న అవినీతిని రూపుమాపడానికి ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నా అక్రమార్కుల ఆగడాలు మాత్రం ఆగడంలేదు. అక్రమాలలో ఆరితేరిన వారి ముందు ప్రభుత్వ నిబంధనలు, చట్టాలు బలాదూర్ అంటున్నారు హత్నూర మండలం సికింద్లాపూర్ గ్రామస్థులు. అక్రమాలలో ఉన్న హద్దులన్ని దాటి, ప్రభుత్వ నిబంధనలను నవ్వుల పాలు చేశారంటున్నారు గ్రామస్థులు. అక్రమార్కుల ఆగడాలు తెలిసినా రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం మరో విశేషం. పట్టాదారులు మృతిచెందినట్లు నకిలీ ధృవపత్రాలు సృష్టించి నలుగురు పట్టాదారుల పేరున ఉన్న వ్యవసాయ పట్టా భూమిని అక్రమమార్గంలో మరోవ్యక్తి పేరున పట్టా మార్పిడి చేసి తమ ఘనతను చాటుకున్నారు ఈ ఘనులు. అక్రమాలలో ఏదైన అవార్డులు ఉంటే దానికి మేమే అర్హులమంటున్న తీరుగా ఉంది హత్నూర మండలంలోనిపరిస్థితి. అయినా రెవెన్యూ వ్యవస్థను అపహస్యం చేసినవారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వహించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు స్థానికులు. హత్నూర మండలం సికింద్లాపూర్ గ్రామం పరిధిలోని సర్వే నెంబర్ 250 మరియు 311లలో మల్లాగౌడ్, వెంకట్రావ్‌గౌడ్, శంకరయ్యగౌడ్, లక్ష్మాగౌడ్, లింగాగౌడ్ సోదరుల పేరున అందరికి సమానంగా ఉంది. ఇందులో లక్ష్మాగౌడ్ ఇతరు సోదరుల వద్ద భూమిని 1995లో కొనుగోలు చేశాడు. దీనికి సంబంధించిన పత్రాలను గ్రామస్థుల సమక్షంలో రాసుకున్నారు. ఆరోజు నుండి భూమిని సాగుచేసుకుంటున్నాడు. కాని పట్టా మార్పిడి కాకపోవడంతో పట్టాదారు కాలంలో అమ్మినవారి పేర్లు ఆన్‌లైన్ వస్తున్నాయి. ప్రభుత్వం కల్పించిన సాదబైనామాల పథకంలోనూ పట్టా మార్పిడికి దరఖాస్తు చేసుకున్నారు. దీనిపై ప్రభుత్వం తుది ఉత్తర్వు ఇవ్వకపోవడంతో అవి ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయి. పట్టామార్పిడి జరుగుతుందా లేదా, పట్టాదారుల వారసులను పట్టా గురించి అడిగితే వారి డిమాండ్లు ఏముంటాయో అనే ఆలోచనలో పడ్డా సదరు రైతు స్థానిక నాయకుడు ఒకరి దృష్టికి తీసుకుపోగా, అతను పని పూర్తి చేయడానికి మార్గం చూపినట్లు గ్రామస్థులు తెలిపారు. ఆలోచన వచ్చేందే తడువుగా నకిలీ ధృవపత్రాలు సృష్టించారు. పట్టాదారు కాలంలో ఉన్న నలుగురు చనిపోయినట్లు నకిలీ పత్రాలు, వారసత్వ ధృవపత్రాలు సృష్టించి, హత్నూర తహసీల్దార్‌కు పౌతిమార్పిడి కొరకు దరఖాస్తు చేయగా, గత సంవత్సరం ఆగస్టు 23న నలుగురి పేరున ఉన్న వ్యవసాయ భూమీ సుమారు 35 గుంటలు అక్రమ మార్గంలో పట్టా మార్పిడి జరిగింది. అసలు పట్టాదారులలో సికింద్లాపూర్ గ్రామానికి చెందిన కావేల్లి మల్లాగౌడ్ తండ్రి పోతాగౌడ్ 2000 సంవత్సరంలో మృతి చెందితే, నఖిలీ ధృవపత్రంలో 5.11.2012 సంవత్సరంలో మృతి చెందినట్లు నకిలీ ధృవపత్రాలు సృష్టించారు. మల్లాగౌడ్ వారసులు ఆన్‌లైన్ వహనిలో పరిశీలించగా ఇప్పటి వరకు మా పెద్దల పేరున వస్తున్న భూమీ, ఇతరుల పేరున ఏలా మారిందని అదాతీయగా, నఖీలి ధృవపత్రాలు సృష్టించి పట్టా మార్పిడి చేసుకున్నట్లు ధృవీకరణ అయింది.విషయం తహసిల్దార్ దృష్టికి పోవడంతో, ఇరువురిని తహసిల్దార్ పిలిపించి, విచారించగా, నఖీలిధృవపత్రాలు సృష్టించి చేసుకున్నామని, స్థానిక నాయకుడు ఒకరి సూచన పేరుకు ఇలా చేశామని, అతనికి 80వేలు ఇచ్చామని చెప్పినట్లు గ్రామస్థులు పలువురు తెలిపారు. ఈడబ్బులను సదరు వ్యక్తి అకౌంట్‌లో వేసినట్లు తెలిసింది. ఈవిషయమై హత్నూర తహసిల్దార్ పద్మావతిని వివరణ కోరగా సికింద్లాపూర్ వ్యవసాయ భూమి పట్టామార్పిడిలో నకీలి ధృవపత్రాలు పెట్టి పట్టా మార్పిడి చేసినవిషయం తనదృష్టికి వచ్చిందని,సదరు వ్యక్తిని పిలిపించి విచారించగా, అక్రమ పద్దతిలో జరిగి పట్టామార్పిడిని, ఎవరిది వారికి తిరిగి రిజిస్ట్రేషన్ చేసిఇస్తామని హామీ ఇచ్చారని బదులిచ్చారు.



అక్రమార్కులు సృష్టించిన నకిలీ మరణ ధృవపత్రము

## రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

**చిన్నశంకరంపేట, మే 2,ప్రభాతవార్త:** రైతులు మనోధైర్యం కల్పోవద్దని, పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి రైతులకు హామినిచ్చారు. మంగళవారం మండల పరిధి దర్పల్లి గ్రామంలో వడగండ్ల వానతో దెబ్బతిన్న వరి పంటలను మండల వ్యవసాయశాఖ అధికారులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు పరిశీలించారు. అనంతరం పంట నష్టపోయిన రైతులతో చరవాణిలో ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డితో మాట్లాడించారు. రైతులు ఎవరూ అధైర్య పడోద్దని వారికి తెలిపారు. పంట నష్టపోయిన రైతులు తమ వివరాలను వ్యవసాయశాఖ అధికారుల వద్ద నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి సిద్దిరాంరెడ్డి, నాయకులు ఉప్పరి శ్రీను, మహిపాల్ రెడ్డి, లింగారెడ్డి, సుధాకర్‌నాయక్, కుమ్మరి ప్రవీణ్ తదితరులున్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



సంగయపల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న రాజు

**చిన్నశంకరంపేట, మే 2, ప్రభాతవార్త:** రైతు సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు అన్నారు. మంగళవారం మండల పరిధి సంగయపల్లిలో సొసైటి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన ఏర్పాట్లను చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, రైతులు పాల్గోన్నారు.

## రైతులకు అందుబాటులో ఇఫ్కో నానో డీఏపి

**-ఇఫ్కో మేనేజర్ చంద్రబాబు నాయుడు**

**పాపన్నపేట, మే 2, ప్రభాతవార్త:** దేశంలో మొదటి మారు ఇఫ్కో ద్వారా నానో డీఏపి పంపిణి చేయనున్నట్లు మెదక్ జిల్లా ఇఫ్కో మేనేజర్ చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో తనను కలిసిన విలేఖరులతో చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ద్రవరూప డేపి తో బహుళ ప్రయోజనాలు అందుకునే అవకాశం ఉందన్నారు. భారత దేశంలో ఈ సారి 25లక్షల టన్నుకు సమానమైన 5 కోట్ల నానో డీఏపి ద్రవరూప బాటిళ్లను అందుబాటులోకి తెస్తున్నట్లు పేర్కొన్నారు. సాంప్రదాయ ఎరువు కంటే చౌకగా రైతులకు అందుకుంటారన్నారు. డీఏపి బస్త ధర 1350 రూపాయలు ఉంటే లిక్విడ్ ధర కేవలం 6వందల రూపాయలకే రైతులు అందుకోవచ్చున్నారు. మొక్కల ఉత్పాదకతను పెంచడానికి లిక్విడ్ డీఏపి సమర్ధవంమైన పరిష్కారమన్నారు. జీవ శాస్త్ర పరంగా సురక్షితమే కాక నేల, నీరు, వాయు కాలుష్యం తగ్గుతుందన్నారు. రవాణ వేర్ హౌజింగ్ ధర గణనీయంగా తగ్గుతుందని పేర్కొన్నారు. సాంప్రదాయ డీఏపి దగుమతులపై ఆధార పడటం తగ్గుతుందన్నారు. రైతులు లిక్విడ్ డీఏపితో ప్రయజనం పొందాలని సూచించారు.

## రైతులు అధైర్య పడవద్దు ప్రభుత్వం అండగా ఉంది

**ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి**

**నర్సాపూర్, మే 2 ప్రభాతవార్త:** అకాల వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులు అధైర్య పడవద్దని బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉండి పంటల నష్ట పరిహారం చెల్లిస్తుందని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. మంగళవారం నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట,నారాయణపూర్, లింగాపూర్, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో వడగండ్ల వానలు, అకాల వర్షాలకు గ్రామాల్లో దెబ్బతిన్న పంటలను వారు పరిశీలించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ.రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటలు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులు అధైర్య పడకుండా ఉండాలని, ప్రభుత్వం పంటల నష్టపరిహారం తప్పక చెల్లిస్తుందన్నారు. అంతేగాక తడిపిన ధాన్యాన్ని కూడ ప్రభుత్వం ప్రతి గింజ వరకు కొనుగోలు చేస్తుందన్నారు.మండల పరిధిలో సుమారు 390 ఎకరాల్లో వరి పంటలకు నష్టం వాటిల్లిందని వ్యవసాయాధికారులు తెలిపారు. ఈ సందర్బంగా మండలంలో దెబ్బతిన్న పంటలను పరిశీలించి పంటలు నష్ట పోయిన రైతుల నివేదికను తయారు చేయాలని వారు వ్యవసాయాధికారులను ఆదేశించారు.ఈ నివేదికను జిల్లా కలెక్టర్ కులందించి పంటల నష్ట పరిహారం రైతులకు ఇవ్వడానికి కృషి చేస్తామని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జడ్‌పి కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్‌రెడ్డి, మండల తహాశీల్దార్ ఆంజనేయులు, వ్యవసాయ శాఖ ఏడిఏ సురేఖ, ఏఓ అనిల్‌కుమార్, ఏఈఓ దుర్గా ప్రసాద్, నాయకులు వెంకట్రామ్‌రెడ్డి,బిఆర్ఎస్ నేత ఫైడి శ్రీధర్‌గుప్త, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు శేఖర్,నాయకులు శివకుమార్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, రైతులు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి : సర్పంచ్

**నర్సాపూర్, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని నారాయణపూర్ సర్పంచ్ మమ్మద్ ఇస్రత్ పాతీమా అన్నారు. మంగళవారం మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామంలో సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ పాతీమా అబుబాయ్ అధ్వర్యంలో నారాయణపూర్ గ్రామ పంచాయతీ భవనంలోకంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ పాతీమా అబుబాయ్ చేతుల మీదుగా ప్రారంబించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంధత్వ నివారణ కోసం సిఎం కెసిఆర్ అధ్వర్యంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు.ఈ కంటి వెలుగుకార్యక్రమంలో ప్రతి ఒక్కరు మరియు కంటి వ్యాధులున్నవారు పాల్గొని కంటి పరీక్షలు చేసుకోవాలని అన్నారు.కంటి పరీక్షలు చేసుకున్న అనంతరం అవసరమున్న వారికి కంటి అద్దాలను,మందులను ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.అంతేగాక కంటి ఆపరేషన్‌లు అవసరమున్న వారికి ఇతర పెద్ద ఆసుపత్రులకు తీసుకెళ్లి కంటి ఆపరేషన్‌లను ఉచితంగా చేయించడం జరుగుతుందని తెలిపారు.ఈ మేరకు గ్రామస్తులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ పాతీమా అబుబాయ్ సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మహ్మద్ ఇస్రత్ పాతీమా అబుబాయ్ తో పాటు కంటి వైద్యులు, వైద్య సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి సమాజంలో ట్రాంజెండర్స్ ప్రజలందరితో సమానం

**జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి, మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ అనిత**

**నర్సాపూర్, మే 2, ప్రభాతవార్త:** నేటి సమాజంలో ట్రాంజెండర్స్ తక్కువేమి కాదని ప్రజలందరితో సమానమని నర్సాపూర్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి, మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ అనిత అన్నారు. మంగళవారం నర్సాపూర్ కోర్టు ఆవరణలో మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ అధ్వర్యంలోట్రాంజెండర్స్ కి చట్టాలపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సదస్సు కు ముఖ్య అతిథిగా హాజరైన జూనియర్ సివిల్ జడ్జి న్యాయమూర్తి, మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ అనిత మాట్లాడుతూ ట్రాంజెండర్స్ నేటి సమాజంలో ప్రజలందరితో మమేకమై గొప్పగొప్ప చదువులు చదువుతూ ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. బారత రాజ్యాంగం ద్వార సంక్రమించిన హక్కులను సంపూర్ణంగా సద్వినియోగం చేసుకుంటు ప్రభుత్వ పరమైనటువంటి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకుంటు జీవితంలో స్థిరపడాలన్నారు. సమాజంలో చట్టవిరుద్ధమైన పనులు చేయకుండా చట్టాలపైన అవగాహన కల్పించుకొని స్వశక్తులో సామాజిక పరిస్థితులను మెరుగుపరుచుకుంటు తమ తల్లిదండ్రుల కన్న కలలు సాపల్యం చేయాలని ఆమె సూచించారు. మండల్‌లీగల్ సర్వీస్ కమిటీ ద్వార వివిద చట్టాల పైన గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన సదస్సులను నిర్వమిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న టాంజెండర్స్ మాట్లాడుతూ సమాజంలో మమ్ములను కూడ మానవత్వంతో చూడాలన్నారు.ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ ట్రాంజెండర్స్ లు చట్టానికి లోబడి కార్యక్రమాలు కొనసాగించాలన్నారు.ఈకార్యక్రమంలో లీగల్ సర్వీస్ న్యాయవాది స్వరూపరాణి, కోర్టు సూపరిండెంట్ శ్రీనివాస్, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సతీష్, ట్రాజెండర్స్‌నాయకురాలు సునీత, సిస్రమాని, అవంతిక, లీగల్ సర్వీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, పోలీస్ కోర్టు కానిస్టేబుల్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేటపై సిద్దిపేట నేతల కుట్ర

**అన్నీ వనరులున్నా**
**రెవెన్యూ డివిజన్ ఏర్పాటుకు దక్కని మోక్షం**
**రిలే నిరాహార దీక్షలకు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ.**
**బీఆర్ఎస్ పాలనా తీరుపై ధ్వజమెత్తిన పీసీసీ ప్రతినిధులు.**
**చౌదరి సుప్రభాతరావు, మ్యాడం బాలక్రిష్ణ**




రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు సుప్రభాతరావు, మ్యాడం బాలక్రిష్ణ

**రామాయంపేట, మే 2, ప్రభాతవార్త**

మెదక్ అసెంబ్లీ నియోజకవర్గంపై సిద్దిపేట నేతలు కుట్ర చేసి అభివృద్దిని అడ్డుకుంటున్నారని, అందులో భాగంగానే అన్నీ వనరులున్నా రామాయంపేట పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా గుర్తించడం లేదని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిధులు చౌదరి సుప్రభాతరావు, మ్యాడం బాలక్రిష్ణ ధ్వజమెత్తారు. రామాయంపేట రెవెన్యూ డివిజన్ ఏర్పాటు కోరుతూ గత 37 రోజులుగా జరుగుతున్న రిలే నిరాహార దీక్ష శిభిరానికి కాంగ్రెస్ పార్టీ నేతలు మంగళవారం నాడు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెదక్ అభివృద్ధి కుంటుపడిందని, ఇక్కడ ఏర్పాటు కావాల్సిన కార్యాలయాలు, సంస్థలు సిద్దిపేటకు తరలిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట దొరల చేతిలో మెదక్ అసెంబ్లీ నియోజకవర్గం బంధీ అయ్యిందన్నారు. మెదక్ అభివృద్ధి తిరోగమన దశలో ఉందన్నారు. ఒకనాడు అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా వెలుగొందిన రామాయంపేట ఉనికిని ప్రస్తుత పాలకులు ప్రశ్నార్థకం చేశారన్నారు. రెవెన్యూ డివిజన్‌ల ఏర్పాటు ప్రక్రియలో తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. రామాయంపేట ప్రజల న్యాయమైన డిమాండ్కుఉ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా మద్దతు తెలుపుతుందన్నారు. అంతకు ముందు పట్టణంలోని ఒకటవవార్డులోని అంబేద్కర్ విగ్రహంనుండి భారీ ర్యాలీగా బయలుదేరి రిలే దీక్షా శిభిరానికి చేరుకున్నారు. ఈకార్యక్రమంలో రామాయంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్‌రెడ్డి, చిన్న శంకరంపేట వైస్ ఎంపిపీ సత్యనారాయణ గౌడ్, ఎంపిటీసీల ఫోరం అధ్యక్షులు శివకుమార్, ఎంపీటీసీలు ప్రసాద్‌గౌడ్, నాగులు, స్వామి, నార్సింగి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోవర్దన్, రామాయంపేట మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రొయ్యల పోచయ్య, పట్టణ మాజీ పట్టణ అధ్యక్షులు దాకి స్వామి, పార్టీ సీనియర్ నాయకులు దోమకొండ యాదగిరి సాగర్, కుమార్ సాగర్, గుడాల లింగం, మోతుకు రాజు, కోనాపురం వెంకటి (వైఎస్), బొట్ల బాబు, మదూరి నవీన్, పర్వతాపూర్ చందర్, పార్టీ యువ నాయకులు ధర్మారం శ్రీకాంత్‌రెడ్డి, రెడ్డమైన నరేష్, దాకి నాగేందర్‌తో పాటు స్థానిక జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

**కొడంగల్,మే 2ప్రభాతవార్త**

అకాల వర్షాలతో దెబ్బతిన్న పంటలను వ్యవసాయాధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఇటీవలే రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలతో చేతికొచ్చిన మొక్కజొన్న,వరి పంటలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. మంగళవారం మండల పరిధిలోని పాతకొడంగల్ గ్రామంలోని పంటలను ఏఈఓ రాజు రాథోడ్,మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్‌లు పరిశీలించారు. మండలంలోని పాతకొడంగల్,ఐనాన్‌పల్లి తదితర గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న వరి,మొక్కజొన్న,ఉల్లిపంటలను పరిశీలించారు.పాతకొడంగల్ గ్రామానికి చెందిన రైతు రాజశేఖర్ మొక్క జొన్న పంటతో పాటు గోపాల్‌నాయక్, హన్మానాయక్ వరిపంట లను పరిశీలించారు. వ్యవసాయాధికారి మాట్లాడుతూ... పంట న ష్టంపై ఉన్నతాధికారులకు నివేదికలు అందించనున్నట్లు తెలిపారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

**కొడంగల్,మే 2ప్రభాతవార్త**

అనారోగ్యంతో ఆసుపత్రుల్లో ఖరీదైన వైద్యానికి అవసరమవుతు న్న ముఖ్య మంత్రి సహయ నిధి పేదలకు ఓ వరంలాంటిదని మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ అన్నారు.కొడంగల్ మున్సిపల్ పరిధిలోని వడ్డర్‌గల్లికి చెందిన వై,బసంతి ఇటీవలే అనారోగ్యంతో హైద్రాబాద్‌లోని ఓ ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు.పేదరికం కావడంతో ముఖ్యమంత్రి సహయ నిధికి ధరఖాస్తు చేసుకోవడంతో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహకా రంతో ఆయనకు రూ.70వేలు మంజూరైయ్యాయి.ఈ క్రమంలో మంగళవారం మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్‌యాదవ్ లబ్దిదారుడి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేశారు.

## గ్రామపంచాయతీ కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం వివక్ష

**తాండూరు టౌన్ మే 2,ప్రభాతవార్త :**

గ్రామపంచాయతీ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం వేయి రూపాయలు పెంచడం అంటే గ్రామపంచాయతీ కార్మికులపై వివక్ష చూపడమని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ పేర్కొన్నారు.మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో తాండూరు పట్టణంలో మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ....తెలంగాణ ప్రభుత్వం మే డే కార్మిక దినోత్సవం సందర్భంగా జిహెచ్ఎంసి మున్సిపల్ గ్రామపంచా యతీ పారిశుధ్య కార్మికులకు వెయ్యి రూపాయల వేతనాన్ని పెంచుతూ ప్రకటించింది.ఈ ప్రకటన గ్రామపంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం సవతి తల్లీ ప్రేమ చూపిస్తుందని రాష్ట్రంలో ఇప్పటికే పిఆర్సి జీవో నెంబర్ 60 ప్రకారం 15వేలు ఆరు వందల రూపాయలను మున్సిపల్ కార్మికులకు నిర్ణయిం చింది.కానీ నేడు రాష్ట్ర ముఖ్య మంత్రి ఈ రెండు రంగాల కార్మి కులకు ఒకే విధంగా పోల్చుతూ ఒకే విధమైన వేతనాలు పొందు తున్న కార్మికులుగా చిత్రీకరించి ప్రజలను మభ్యపెట్టి మేడు సందర్భంగా పారిశుధ్య కార్మికులందరికి వెయ్యి రూపాయల వేతనాన్ని పెంచుతున్నట్లు ప్రకటించడం అన్యాయం అని అన్నారు.పంచాయతీ కార్మికులకి జివో నెంబర్ 60 ప్రకారం వేతనా లు ప్రకటించేంతవరకు పోరాటం చేస్తునే ఉంటామని హెచ్చరించా రు.కార్యక్రమంలోసిఐటియు నాయకులు, పాల్గొన్నారు.

## పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ పథకం వరం

**-పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి**

**పూడూరు, మే 2, ప్రభాతవార్త :**

పేదింటి ఆడపడుచులకు కళ్యాణలక్ష్మీ పథకం వరంలాంటిదని పరిగి ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి పేర్కొన్నారు.మంగళవారం పూడూరు మండల పరిషత్తు కార్యాలయంలో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ లబ్దిదారు లకు చెక్కులను ఎంపిపి పూడుగుర్తి మల్లేశంతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాదీముబారక్, కళ్యాణ లక్ష్మీ వంటి పథకాల ద్వారా రూ,లక్షా 116 అందజేయ డంవల్ల నిరుపేద కుటుంబాలకు పెళ్లిళ్ల సమయంలో సిఎం కేసీఆర్ బరోసానివ్వడం జరిగిందని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగు తుందని,గతంలో ఏ ప్రభుత్వం ప్రవేశ పెట్టని పథకాలను బిఆర్ ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందన్నారు.సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ప్రజా ప్రతి నిధులకు సూచించా రు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భరోసా సభను విజయవంతం చేయాలి

**-బీఎస్పీ తాలూకా ఇంచార్జ్ నర్మద కిష్టప్ప**

**కొడంగల్,మే 2ప్రభాతవార్త**

బహుజన సమాజ్ పార్టీ అద్వర్యంలో ఈనెల 7న హైద్రాబాద్‌లో నిర్వహిస్తున్న తెలంగాణా భరోసా సభను విజయవంతం చేయాలని బీఎస్పీ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ నర్మద కిష్టప్ప పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక ఐబిలో తెలంగాణా భరోసా సభ పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు బీఎస్పీ రాష్ట్ర అద్యక్షులు ఆర్ఎస్,ప్రవీణ్‌కుమార్ అద్యక్షతన నిర్వహించనున్న తెలంగాణా భరోసా సభకు బహుజన సమాజ్ పార్టీ అధినేత్రి, జాతీయ అద్యక్షురాలు మాయావతి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని తెలిపారు.ఇందుకుగాను నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి బీఎస్పీ నాయకులు,కార్యకర్తలు,యువకులు,మేధావులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో పార్టీ నాయకులు అంతారం పురుషోత్తం,సురేష్,ఎస్ఎస్‌యూ ముకుంద్,కృష్ణ, అనిల్,వెంకట్, మల్లేష్,కె.రాములు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో వేసవి తరగతులు

**తాండూరు, మే 2, ప్రభాతవార్త :**

ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన అందిస్తున్నట్లు యాలాల మండల విద్యాధికారి సుధాకర్‌రెడ్డి తెలిపారు. వేసవి సెలవుల్లో విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. మంగళవారం యాలాల మండలం జక్కెపల్లిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేసవి తరగతులను ఎంఈఓ సుధాకర్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లీలావతి, గ్రామ సర్పంచ్ నారాయణమ్మతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేష్, మల్లేష్, గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, మే 2,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చింతకుంట తాండకు చెందిన పలువురు నాయకులు మంగళవారం ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలకు ఆకర్శితులై పార్టీలో చేరుతు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హాఫీజ్, చందు నాయక్, గోపాల్ నాయక్, చందర్ నాయక్, వెంకట్‌నాయక్, రాజు, పడకంటి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ శ్రమశక్తి అవార్డు అందుకున్న నాట్కో కార్మికుడు

**-మంత్రి మల్లారెడ్డి చేతుల మీదుగా ప్రదానం**

**నందిగామ మే 2,ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతిష్టాత్మకమైన ఉత్తమ శ్రమశక్తి అవార్డును నాట్కో కార్మికుడు శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు.ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ రవింద్రభారతీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా శ్రీనివాస్ గౌడ్ అందుకున్నారు.నాట్కో మజ్దూర్ సంఘం తరపున జి.శ్రీనివాస్ గౌడ్ శ్రమశక్తి అవార్డు దక్కడం పట్ల నాట్కో యాజ మాన్యం తోటి కార్మిక సంఘం నాయకులు ,కార్మికులు శ్రీనివాస్ గౌడ్‌ను అభినందిస్తూ పూల మాలలు శాలువాలు వేసి సన్మానించారు.

## ఉపాధి హామీ పనులపై గ్రామసభ

**తలకొండపల్లి మే2,ప్రభాతవార్త :**

తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో చేసిన పనుల గురించి సోషల్ ఆడిట్ పనులకు సర్పంచ్ చంద్రయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు.గ్రామంలో ఉపాధి హామీ కింద చేసిన పనుల గురించి చర్చించారు.అదే విధంగా పనులు చేసినవారికి డబ్బులు పడ్డావా లేవా విషయాన్ని అడిగి తెలుసుకున్నా రు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్రయ్య,ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డు మెంబర్ శీను,విలేజ్ సెక్రెటరీ బాలరాజ్,ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య, డిఆర్‌పి .సత్య నారాయణ వారి బృందం,గ్రామస్తులు,పాల్గొన్నారు.

## ధ్యానంతో సర్వరోగనివారణ

**జిల్లెడు చౌదరిగూడ, మే 02,(ప్రభాతవార్త):**

ధ్యానం చేయడం వల్లన సర్వరోగనివారణ జరుగుతుందని పిరమిడ్ స్పిరిచువల్ సోసైటి ధ్యాన ప్రచార కార్యదర్శి బంగ్లా అంజనేయ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఫీర్జాపూర్, గంజల్ పహాడ్, కుర్వగడ్డ, చలివేంద్రంపల్లి గ్రామాల్లో ధ్యానంపై అవగా హన కార్యకర్యమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రతి రోజు ధ్యాన్య చేయడం వల్లన వ్యాదులు తమ దరిచేరవని ఆయన పెర్కొన్నారు. నిత్యజీవితంతో ఎదుర్కోనే అనేక వత్తిడిలు ధ్యానం చేయడం వల్లన దరమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృ ష్ణరెడ్డి, వెంకటలక్ష్మీ, తిరుపతయ్య, వెంకటేశ్వర్లు, వరలక్ష్మీ పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పరిశీలించిన టీఏ

**జిల్లెడు చౌదరిగూడ, మే 02,(ప్రభాతవార్త):**

జిల్లెడు చౌదరిగూడ మండలంలోని తుమ్మలపల్లి గ్రామంలో మంగళవా రం ఉపాధి హామీ పనులను టెక్నికల్ అసిస్టెంట్ వినోద్‌కుమార్ పరిశీలిం చారు. ఈ సందర్బంగా గ్రామంలో ఉపాధి హామీ పనులు, నర్సరీని ఆయన పరిశీలించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రభుత్వ నిబం ధల ప్రకారం పనులు చేయాలని ఆయన పెర్కోన్నారు. ఈ కార్య క్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, రైతులు పాల్గొన్నారు.

## దేశంలోనే ఆదర్శవంతమైన స్కీం కంటి వెలుగు

**శంషాబాద్ మే2,ప్రభాతవార్త :** కంటి వెలుగు పథకం దేశంలోనే ఆదర్శ వంతమైన పథకమని శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి పేర్కొన్నారు.14వ,వార్డు కౌన్సిలర్ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు వైద్య శిబిరాన్ని కమిషనర్ భోగేశ్వరులతో కలిసి ఆమె మంగళ వారం ప్రారంభించారు.భారతదేశం గర్వించదగ్గ పథకాలతో కంటి వెలుగు ఒకటని ఏ రాష్ట్రంలో కూడా లేని విధంగా ప్రజల కంటిచూపును మెరుగు పరచడం కోసం ముఖ్యమంత్రి కెసిఆర్ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు.ఈ పథకం అన్ని రాష్ట్రాల వారు ప్రవేశపెట్టడానికి ముందుకు వస్తున్నారని ముఖ్యమంత్రి కెసిఆర్ చొరవతో ప్రజలకు ఉపయోపడే అనేక స్కీంలను ప్రారంభించడం జరిగిందని వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ అన్నారు.సర్వేంద్రియం నయనం ప్రధానం అని పెద్దలు చెప్పిన విధంగా మనిషి శరీరంలోని అన్ని ఇంద్రియాల కన్నా కళ్లు ఎంతో ప్రధా నమైనవి అని వాటిని అత్యంత జాగ్రత్తగా చూసుకోవాల్సి న బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని తెలిపారు.కంటి చూపు లేకుంటే ఈ రంగుల ప్రపంచాన్ని అందమైన లోకాన్ని చూడలేమని ప్రతి ఒక్కరికి కంటి చూపు అవసరాన్ని గుర్తించి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని గోపాల్ యాదవ్ స్ప ష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ దివ్య కో ఆప్షన్ నెంబర్ కవితా ప్రసాద్,స్థానిక నాయకులు బండి వెంకటేష్ యాదవ్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిది

**నందిగామ మే 2,ప్రభాతవార్త :**

దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ పార్టీ కన్నతల్లీ వంటిదని,పార్టీలో కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు గుర్తింపుతో పాటు మంచి గౌరవం దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు జిల్లెల రాంరెడ్డి అన్నారు. మంగళవారం నందిగామ మండల కేంద్రంలో ఆ పార్టీ మండల అధ్యక్షు డు జంగ నర్సింలు ఆధ్వర్యంలో నందిగామ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ని ఎన్నుకున్నారు.ఈ ఎన్నికల్లో నూతన గ్రామ కమిటీ అధ్యక్షుడిగా పిట్టెల రాములు ముదిరాజ్,ఉపాధ్యక్షులుగా సప్పిడి మహేష్,ఏ పూరినం దం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అగ్గి అశోక్ గౌడ్,ప్రధాన కార్యదర్శిగా చెన్నగల్ల యాదగిరి,ఎస్సీ సేల్ గ్రామ కమిటీ అధ్యక్షుడుగా తడకల జంగయ్యను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రాంరెడ్డి మాట్లాడుతూ...రాబోయే ఎన్నికల్లో టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి కావడం ఖాయమన్నారు.షాద్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ,టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా రూపుదిద్దుకుంటుందని,పార్టీ కార్యకర్తలు సైనికులా తయారై గెలుపుకోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

## సిద్దిపేట యువత చెంతన ఐటీ టవర్

**జూన్ 2న మంత్రి చేతుల మీదుగా టవర్ ప్రారంభం**

**ఐటీ కంపెనీల ప్రతినిధులతో మంత్రి హరీష్‌రావు సమీక్షా**

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంలో భాగంగా సిద్దిపేటలో నిర్మించిన ఐటీ టవర్‌ను జూన్ 2న రాష్ట్ర అర్థిక,అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. ఈ మేరకు డాక్టర్ బి.అర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నెట్ విజన్, జోలాన్ టెక్,విసన్ టెక్,అమిడాయ్ ఎడ్యుటెక్, ఫిక్సిటీ టెక్నాలజీస్, ఇన్నోసోల్ ఐటి కంపెనీల ప్రతినిధులతో మంత్రి హరీష్‌రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సిఎం కెసిఅర్, ఐటీ శాఖ మంత్రి కెటిఅర్ అలోచనతో ఇప్పటికే కరీంనగర్, ఖమ్మం, వరంగల్‌లలో ఏర్పాటు చేసి ఐటి టవర్ల ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు లభించయన్నారు. సిద్దిపేటలో 718 సిటింగ్ కెపాసిటితో నిర్మించిన ఐటీ టవర్‌లో భాగస్వామ్యం అయ్యేందుకు ప్రముఖ కంపెనీలు ముందుకు రావడం సంతోషంగా ఉందన్నారు. అయా కంపెనీల ద్వారా 300 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని తెలిపారు. స్థానిక యువతకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. సిద్దిపేట ఐటీ టవర్‌లో భాగస్వామ్యం అయ్యేందుకు వచ్చే కంపెనీలకు రెండు యేండ్ల పాటు ఉచితంగా నిర్వహణ, అద్దె, విద్యుత్, ఇంటర్నేట్ బిల్లుల భారం లేకుండా చూస్తామని మంత్రి తెలిపారు. హైదారాబాద్‌కు అతీసమీపంలో ఉన్న సిద్దిపేట ఐటీ టవర్ అహ్లాదకరమైన వాతావరణంలో రాజీవ్ రహదారిపై ఉందన్నారు. తమతో కలిసి వచ్చే కంపెనీలకు ఎలాంటి రాయితీలు కావాలన్నా ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. ఈ సందర్భంగా పలు ఐటీ కంపెనీల ప్రతినిధులు మాట్లాడుతూ ఐటీ టవర్‌లో పని చేసే విద్యార్థులకు తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాల్జెడ్ అధ్వర్యంలో అయా కంపెనీల అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇస్తామన్నారు. స్థానిక యువతకు స్టాఫ్ కొలువులు వచ్చేందుకు పెద్ద ఎత్తున రాయితీలు అందిస్తూ కంపెనీలను అహ్వానించడం పట్ల మంత్రి హరీష్‌రావుకు ఐటీ కంపెనీల ప్రతినిధులు అభినందనలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తెలంగాణ ఐటీ ఇన్వెస్ట్మెంట్స్ సీఈవో విజయ్ రంగినేని, అమిడ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ప్రైవేటు లి॥ డైరెక్టర్ అలుగు ముత్యం, శ్రీకాంత్, శేఖర్ శంషాబాద్, చంద్రకాంత్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధికరించాలి

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసరి లింగరావు**

**కొండపాక, మే 2, ప్రభాతవార్త :** జెపిఎస్, ఒపిఎస్‌లుగా పని చేస్తున్న పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కొండపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, రవీంద్రనగర్ సర్పంచ్ వాసరి లింగరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత ఐదు రోజులుగా రెగ్యులరైజేషన్ కొసం కలెక్టర్ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న ధర్నాకు మంగళవారం అంకిరెడ్డిపల్లి ఉప సర్పంచ్ జలిగామ నర్సింగరావుతో కలసి మద్దతు ప్రకటించి మాట్లాడారు. సీఎం కేసీఅర్ చెప్పిన విధంగా నాలుగు సంవత్సరాలు జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రొజెషన్ ఫిరియడ్‌ను పూర్తి చేసిన వారిని రెగ్యులరైజ్ చేసి మాట నిలబెట్టుకోవాలని కోరారు. బిఅర్ఎస్ ప్రభుత్వం హయంలో ప్రభుత్వ ఉద్యోగులు అనేక రకాల ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని విమర్శించారు. వచ్చే ఎన్నికల్లో బిఅర్ఎస్‌కు ప్రజలు ఓట్ల రూపంలో బుద్ది చెప్పడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తరపున కార్యదర్శులకు అండగా ఉండి క్రమబద్దికరణ కోసం రోడెక్కి పోరాడుతామన్నారు. ఇప్పటికైన జెపిఎస్, ఒపిఎస్ కార్యదర్శులను క్రమబద్ధికరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## కంటి సమస్యల నివారణకే కంటి వెలుగు

**కొండపాక, మే 2, ప్రభాతవార్త :** గ్రామాల్లోన్ని ప్రజల కంటి సమస్యలను నివారించడానికే కంటి వెలుగు కార్యక్రమన్ని ప్రభుత్వం ప్రారంభించిదని ఈజిఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కొల సద్గుణ అన్నారు. మంగళవారం మేదినిపూర్‌లో కంటి వెలుగు కార్యక్రమన్ని సర్పంచ్ తాడెం దశరథంతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజల అరోగ్యం కోసం సీఎం కేసీఅర్ ఎన్నో రకాల కార్యక్రమాలను నిర్వహిస్తున్నరన్నారు. నిరు పేదలు కంటి వైద్యం కోసం అర్థికంగా ఇబ్బందులు పడకుండా ప్రభుత్వమే ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తుందని తెలిపారు. అవసరమైన వారికి కంటి అద్దాలు, అపరేషన్‌లు చేయడానికి ప్రభుత్వ అన్ని ఏర్పాట్లను చేసిందన్నారు. ప్రజలు కంటి వెలుగు కార్యక్రమన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అందత్వాన్ని పారదొలడానికే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఎర్రవల్లి ఎంపిటిసి విరుపాక ప్రణవి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, అత్మ కమిటీ డైరెక్టర్ లగిశెట్టి కనకయ్య, డాక్టర్ స్నేహ, ఎఎన్ఎంలు నాగలక్ష్మి, పద్మవతి, మరియా, అశా వర్కర్లు కవిత, లావణ్య, విజయలక్ష్మి, అనిఫా, డాట అపరేటర్ సౌజన్య, అఫ్తాలమజిస్ట్ రాజశ్రీ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రమ జీవులకు ఘనంగా సన్మానం

**కొండపాక, మే 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని దుద్దెడలో మే డే సందర్భంగా అంబేడ్కర్ సంక్షేమ సంఘం అధ్వర్యంలో గ్రామ పారిశుధ్య కార్మికులను, పంచాయతీ సిబ్బందిని, అశా వర్కర్లను, విద్యుత్ శాఖ సిబ్బందిని, శాలువాలు కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరెపల్లి మహదేవ్, ఉప సర్పంచ్ గుండెల్లి అంజనేయులు, మిద్దె శివకుమార్, భాకి ప్రభాకర్, అంబేడ్కర్ సంఘం సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో చైన్ స్నాచర్

ఝరాసంగం, మే 2, ప్రభాతవార్త: కూరగాయలు కొంటూ మెడలో గొలుసును తస్కరించిన వ్యక్తి పోలీసు ఠాణాకు చేరిన సంఘటన మంగళవారం సాయంత్రం మండల కేంద్రమైన ఝరాసంగంలో చోటు చేసుకుంది. ఎస్ఐ రాజేందర్‌రెడ్డి కథనం ప్రకారం... మండలంలోని సంగం(కె) గ్రామానికి చెందిన పట్లోళ్ల విఠమ్మ (60) ఝరాసంగంలో ఆర్ఎంపి డాక్టర్ రేవణప్ప ధవఖాన ముందు కూరగాయలు అమ్ముకుంటూ జీవనం సాగిస్తోంది. మంగళవారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో కొండపూర్ మండలం తొగర్‌పల్లి గ్రామానికి చెందిన బి నర్సింలు (36) టమాటా కొనేందుకు విఠమ్మ దగ్గర వెళ్లి టామాటా కావాలంటే నర్సింలు విఠమ్మకు తెలుపగా విఠమ్మ టమాటాలను తూకం వేస్తుండగా నర్సింలు విఠమ్మ మెడలోని నల్లపూసలతో గల బంగారు చిన్న గుండ్లు, ఒక పుస్తె (ఒ తులంగా బరువు గలవి (20 వేల రుపాయల విలువ) దండను తెంపుకుని పారిపోతుండగా విఠమ్మ చేసిన అరుపులతో అటుగా ఉన్న ప్రజలు నర్సింలును పట్టుకుని దేహశుద్ది చేసి పోలీసు టాణాకు చేర్చారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు, జెఎఫ్‌సిఎం కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ వివరించారు.

## ప్రమాదవశాత్తు గొడ కూలి వార్డు మెంబర్ మృతి

**అక్కనపేట, మే 2, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండల పరిధిలోని గుడాటిపల్లి మధిర సోమజి తాండలో గోడ కూలి మహిళ మృతి చెందింది. మిర్జాపూర్ గ్రామానికి చెందిన 6వ వార్డు మెంబర్ బదనపూరం అనుష (28), తన భర్త తిరుపతితో కలిసి గౌరవెల్లి ప్రాజెక్ట్‌లో ముంపునకు గురి అవుతున్న తిరుగుతు పాత ఇండ్లలోని పాత సామాగ్రిని సేకరిస్తున్నారు. అదే క్రమంలో మంగళవారం ఉదయం పాత ఇంటి నుండి ఇనుప వస్తువులను తీస్తుండగా ప్రమాదవశాత్తు గొడ కూలి అక్కడే ఉన్న అనుష మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతురాలికి ఇద్దరు కుమారులున్నారు.

## సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహనికి విరాళం అందజేత

**-డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్‌రెడ్డి**

**కుల్కచర్ల,మే2,ప్రభాతవార్త :**

కుల్కచర్ల మండలం ఇప్పాయిపల్లి గ్రామంలో మంగళవారం నాడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ అవిష్కరణ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్య ని మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.విగ్రహ అవిష్కర ణ కార్యక్ర మంలో పాల్గొన్న అయన 50వేల రూపాయాలను విరాళంగా నిర్వహకులకు అందజేశారు.ఈకార్యక్రమంలో మండల నాయకులు,కార్య కర్తలు పాల్గొన్నారు.

## రూ.30వేలతో అంబేద్కర్ విగ్రహనికి రీలింగ్

**- వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ నందు**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :** వికారాబాద్ మండలం ఎర్రవల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహనికి రూ.30వేలతో స్టీల్ రీలింగ్‌ను ఏర్పాటు చేయించడం జరిగిందని వడ్ల నందు ఫౌండేషన్ చైర్మన్ నందు తెలిపారు. గ్రామంలో అంబేద్కర్ విగ్రహన్ని ప్రతిష్టించనున్న నేపథ్యంలో విగ్ర హం చుట్టూ సరైన విధంగా రేలింగ్ ఏర్పాటు చేయించాలని గ్రామస్తులు కోరిక మేరకు తాము ముందుకు వచ్చి ఫౌండేషన్ ఆద్వర్యంలో ఈ కార్యక్రమం చేప ట్టడం జరిగిందని వివరించారు. రాబోయే రోజుల్లో ఎవరు ఎటువంటి సహా యం కావాలన్నా తమ వంతు సహాకారం అందజేస్తామని నందు పేర్కొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి : ఎంపిపి, జడ్‌పిటిసి

**కొమురవెల్లి, మే 2, ప్రభాతవార్త :** రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని మద్దతు ధరను పొందాలని ఎంపిపి తలారి కీర్తనకిషన్, జడ్పీటిసి సిలువేరు సిద్దప్ప అన్నారు. మండల పరిధిలోని రాంసాగర్‌లో మంగళవారం ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ తాడూరి రవీందర్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, బి గ్రేడ్‌కు రూ.2040 చెల్లించడం జరుగుతుందన్నారు. రైతు పండించిన ప్రతి చివరి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఆందోళన చెందొద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అనురాధ, వార్డు సభ్యులు పద్మ కనకచారి, వివో అధ్యక్షురాలు తతాడూరి శోభ మల్లేశం, కార్యదర్శి రాధిక సత్తిరెడ్డి, సురేందర్‌రెడ్డి, ప్రసాద్‌రావు,సీసీ బాబు, కొండల్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, యాదగిరి, శీను తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**బెజ్జంకి, మే 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని లక్ష్మీపూర్, బేగంపేట, వడ్లూర్ గ్రామాల్లో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పర్యటించి మంగళవారం లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి కళ్యాణలక్ష్మి ్మ చెక్కులతోపాటు చీరలను అందజేశారు. అనంతరం బేగంపేట గ్రామంలో క్యాథలిక్ చర్చ్ స్వర్ణ జూబ్లీ ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన వడ్లూరి పర్శరాములు, చింతకింద పర్శరాములను కండువ కప్పి పార్టీలోకి అహ్వానించారు. అనంతరం లక్ష్మీ పూర్,వడ్లూరు గ్రామాల్లో ఇటీవల పలు కారణాలతో మృతిచెందిన పలువురి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఆయన వెంట ప్రజాప్రతి నిధులు, పార్టీ నాయకులు నిర్మల, కవిత, రాజయ్య, పాకాల మహిపాల్ రెడ్డి, స్వామి, సంజీవరెడ్డి, తిరుపతిరెడ్డి, రాజిరెడ్డి, మధు, శేఖర్‌బాబు, శ్రీనివాస్, తిరుపతిరెడ్డి, దీటి రాజు, మోహన్, శ్రీకాంత్, సుదర్శన్, రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి దయతో అందరూ బాగుండాలి

### మంత్రి హరీష్‌రావు



ప్రత్యేక పూజలు చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**నంగునూర్, మే 2, ప్రభాతవార్త :** ఎల్లమ్మ తల్లి దయతో అందరూ బాగుండాలని ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సోమవారం మండల పరిధిలోని పాలమాకుల గ్రామంలో గౌడ సంఘం అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎల్లమ్మ సిద్ధోగం కార్యక్రమంలోపాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పాలమాకుల గ్రామానికి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకులు తాళ్లపల్లి నారాయణ అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి, ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, నాయకులు వేణుచక్రవర్తి, ఎటి పరమేశ్వర్, రవి, దుంబాల శ్రీనివాస్, కనకయ్య, సిలే ప్రశాంత్, రంగు రమేష్, దుంబాల లింగం, చింటూ గౌడ్, రంగు రాజు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఇన్‌చార్జి ఆర్డీఓ



తహశీల్దార్ కార్యాలంలో రికార్డులను పరిశీలిస్తున్న ఇంచార్జి ఆర్డీఓ

**బెజ్జంకి, మే 2, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం హుస్నాబాద్ ఇంచార్జి అర్డీఓ, జిల్లా శిక్షణ కలెక్టర్ ఫైజాన్ అహమ్మద్ అకస్మికంగా సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. దరఖాస్తుదారులకు సమాచారాన్ని అందివ్వడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలియడంతో అకస్మికంగా తనిఖీ చేయడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతామని తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలోని అధికారుల నుంచి ఎదురయ్యే సమస్యలను నేరుగా అర్డీఓకు ఫిర్యాదు చేయాలన్నారు.

## జీతం పెంచితే సరా.. ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలి

### బిజెపి నేత బత్తుల శంకర్‌బాబు



మాట్లాడుతున్న బత్తుల శంకర్‌బాబు

**హుస్నాబాద్, మే 2, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని లక్షా 6 వేల మంది పారిశుధ్య కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నా అనే రీతిన కొత్త సచివాలయం ప్రారంభోత్సవం పేరిట తానేదో ఘనకార్యం చేసినట్లుగా వేయి రూపాయల జీతం పెంచుతున్నా అని ప్రకటించి ముఖ్యమంత్రి చంకలు గుద్దుకోవడం కాదని వారి జీవితాలకు వారిని ఉద్యోగాల్లో క్రమబద్ధీకరిస్తేనే అసలైనవెలుగులు నిండుతాయని గ్రహించాలని హుస్నాబాద్ బిజెపి అధ్యక్షులు బత్తుల శంకర్‌బాబు మండిపడ్డారు.ఈ నేపథ్యంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ 'కుక్కకు బొక్క వేసిన చందంగా' వేయి రూపాయల జీతం పెంచితే సరిపోదని వారి ఉద్యోగాలను పూర్తిగా పర్మినెంట్ చేస్తేనే వెలుగులు నిండుతాయని శంకర్‌బాబు అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్టు,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను రెగ్యులర్ చేస్తామని ఎనాడో ప్రకటించిన సిఎం నేడు కార్మికులకు వేయి రూపాయల జీతం పెంచుతున్నా అని ప్రకటించి వారి జీవితాలను ఉద్దరించినట్లుగా ప్రవర్తించడం సిగ్గుచేటని మండిపడ్డారు.పారిశుధ్య కార్మికులపై ప్రభుత్వానికి చిత్తశుద్ది ఉంటే తక్షణమే వారి ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని బత్తుల శంకర్ డిమాండ్ చేశారు.

## బీమా చెక్కుల అందజేత

**వర్గల్, మే 2 (ప్రభాతవార్త):** మండలంలోని మజీద్‌పల్లి గ్రామంలో ధ్యవని స్వామి కొన్ని రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా అతనికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉన్నందున మంజూరైన రూ.2 లక్షల ప్రమాద బీమా చెక్కును మంగళవారం రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రమాద బీమా రాష్ట్రంలో అమలుచేస్తున్న అన్ని పథకాలలాగే దేశానికి దిక్సూచిగా మారిందన్నారు. సిఎం కెసిఆర్ రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి సంక్షేమంలో పరుగులు పెట్టిస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతా రమేష్‌గౌడ్, వైస్‌ఎంపిపి కడపల బాల్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ బబ్బూరి లతాశివరాములుగౌడ్, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, బిసిసెల్ అధ్యక్షుడు మురళిగౌడ్, గ్రామ బిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# 'కంటివెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

### జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ



కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రోజాశర్మ

**చిన్నకోడూరు, మే 2, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం కంటివెలుగు పథకం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని అమలు చేస్తుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ వేలేటి రోజాశర్మ అన్నారు. మండల పరిధిలోని అల్లీపూర్ గ్రామంలో మంగళవారం రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. గ్రామంలో 18 ఏళ్ల నిండిన ప్రతిఒక్కరూ కంటి వెలుగు శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలు చేయించుకున్న అనంతరం అద్దాలు అవసరం ఉంటే వెంటనే ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. అనంతరం స్టీల్ బ్యాంకును ప్రారంభించి ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్‌ను పూర్తిగా నిషేధించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిపి మాణిక్యరెడ్డి,ఎఎంసి చైర్మన్ వనితరవీందర్‌రెడ్డి,ఎంపిపి ఉపాధ్యక్షులు పాపయ్య, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కామిని శ్రీనివాస్, సర్పంచ్‌లు రాజుబాయ్, ఎల్లయ్య, ఎంపిటిసి లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఎల్లమ్మ కళ్యాణ వేడుకల్లో పాల్గొన్న జడ్పీ చైర్మన్**

మండల పరిధిలోని రామంచ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీరేణుక ఎల్లమ్మ కళ్యాణ వేడుకల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దయతో ప్రజలు సుభిక్షంగా ఉండాలన్నారు. బిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తుందన్నారు. గీత కార్మికులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ సంతోషి విక్రమాదిత్య, ఎంపిటిసి లక్ష్మీ యాదవరెడ్డి, గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

**మహిళ ఆరోగ్య పథకం పరిశీలన**

చిన్నకోడూరు మండల కేంద్రంలో మహిళ ఆరోగ్య పథకాన్ని మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటీ రోజాశర్మ, ఎంపిపి కూర మాణిక్యరెడ్డితో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం మహిళల అరోగ్యగంపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. మహిళలు ఈ పథకం సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళలకు రూపాయి ఖర్చు లేకుండా అన్ని వైద్య పరీక్షలు చేస్తారని తెలిపారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**మిరుదొడ్డి, మే 2, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మల్లుపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బాలయ్య ్య ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందిన రాహుల్ కుటుంబ సభ్యులను దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు మంగళవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబీకులకు అర్థిక సహాయం అందించి అండగా ఉంటామని తెలిపారు.

## దివ్యాంగులకు చేయూతనందిద్దాం : ఎమ్మెల్యే

**మిరుదొడ్డి, మే 2, ప్రభాతవార్త :** సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్యాంగులకు చేయూతనందించాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. మంగళవారం అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం లో దివ్యాంగులకు ఎమ్మెల్యే రఘునందన్‌రావు సర్పంచ్ మల్లన్నగారి శాంతమ్మతో కలిసి దివ్యాంగులకు బ్యాటరీతో నడిచే ట్రై సైకిళ్లను పంపిణీ చేసి మాట్లాడారు. సాంఘీక సంక్షేమశాఖ సూచనమేరకు అర్హులైన దివ్యాంగులకు కేంద్ర ప్రభుత్వ నిధులతో ట్రై సైకిళ్లను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఎవరైనా నడవలేని పరిస్థితిలో ఉంటే అంగవైకల్య ధ్రువీకరణ పత్రంతోపాటు అధార్ కార్డు రెండు ఫోటోలు జతచేసి సాంఘీక సంక్షేమ శాఖకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు దేవరాజు, జిల్లా కార్యదర్శి మల్లన్నగారి బిక్షపతి, నియోజకవర్గ కన్వీనర్ అంబటి బాలేష్‌గౌడ్, నాయకులు రమేష్‌గౌడ్, నవీన్‌రావు, అమర్, కదారి యాదగిరి తదితరులు ఉన్నారు.

## సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం : జడ్‌పిటిసి

**వర్గల్, మే 2 (ప్రభాతవార్త):** సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం వర్గల్‌లో సర్పంచ్ తూంకుంట గోపాల్‌రెడ్డి అధ్యక్షతన కంటివెలుగు శిబిరాన్ని జెడ్‌పిటిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటివెలుగు శిబిరంలో పరీక్షలు నిర్వహించి అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అంతేకాకుండా అవసరమైన వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు చేయించడంతో పాటు మెరుగైన వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి లతారమేష్‌గౌడ్, ఎంపిడిఓ మేరీ స్వర్ణ కుమారి, పిఏసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సందీప గుప్త, ఉపసర్పంచ్ పసుల రమేష్‌ముదిరాజ్, వైద్యాధికారి హరిత పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ రేణుకాఎల్లమ్మ కళ్యాణం



శ్రీ రేణుకాఎల్లమ్మను దర్శించుకుంటున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి

**మర్కుక్, మే 2 (ప్రభాతవార్త):** మండలకేంద్రంలో మంగళవారం శ్రీ రేణుకాఎల్లమ్మ కళ్యాణం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు ఎల్లమ్మతల్లి కళ్యాణ మహోత్సవానికి హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలు ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని, దేశంలో బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అజయ్‌రెడ్డి, వంటిమామిడి మార్కెట్ డైరెక్టర్ ప్రవీణ్‌చారి, సర్పంచ్ గడ్డం ప్రసాద్, నాయకులు సుధాకర్‌రెడ్డి, బాపురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజు, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ ఇంటర్ ప్రశ్నాపత్రం మార్పిడితో పరీక్ష వాయిదా

**హుస్నాబాద్, మే 2,ప్రభాతవార్త :** ఇంటర్మీడియల్ ఓపెన్‌ఇంటర్ పరీక్ష ప్రశ్నాపత్రం మార్పిడితో వాయిదా పడిన సంఘటన చోటుచేసుకుంది. మంగళ వారం ఇంటర్ ఓపెన్ అర్థశాస్త్రం పరీక్ష ఉండగా పరీక్ష తెలుగు భాష పరీక్షపత్రం కాకుండా ఇంగ్లీష్‌బాషలో పరీక్షపత్రం రాడంతో బోర్డు కమీషనర్ పరీక్షను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## శ్రమశక్తి అవార్డుగ్రహీతకు సన్మానం

**గజ్వేల్, మే 2 (ప్రభాతవార్త):** బిఆర్‌టియు ఆటో యూనియన్ సమస్యల పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు కష్టపడిన బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాగర్ల బాల్‌రాజ్‌యాదవ్‌ను గుర్తించి మే డే సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రవీంద్రభారతిలో శ్రమశక్తి అవార్డు అందజేసిన సందర్భంగా మంగళవారం గజ్వేల్ పట్టణంలోని సిఎం మినీ క్యాంపు కార్యాలయంలో ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి బాల్‌రాజ్‌యాదవ్‌ను సన్మానించారు. అనంతరం ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ బిఆర్‌టియు కార్మికుల సంక్షేమం కోసం పనిచేస్తుందని, బిఆర్‌టియుకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకారం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు ఖాజా విరాసత్‌అలీ, ఏఎంసి డైరెక్టర్ సయ్యద్ మతీన్, గజ్వేల్ నియోజకవర్గ ఆటో యూనియన్ నాయకులు అంతని ఆసా, సూరజ్, ఫరియూసుఫ్, కరీం, కల్యాణ్, శ్రీకాంత్, కృష్ణ, అభిలాష్, బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, సాయిబాబా పాల్గొన్నారు.



బాల్‌రాజ్‌యాదవ్‌ను సన్మానిస్తున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

## కరాటే శిక్షణా శిబిరం సద్వినియోగం చేసుకోవాలి

### -మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, మే 2 (ప్రభాతవార్త):** జిల్లా యువజన సంక్షేమ, క్రీడల శాఖ సహకారంతో జిల్లా కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం గజ్వేల్ పట్టణంలో కరాటే వేసవి శిక్షణా శిబిరాన్ని మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతకు, క్రీడాకారులకు, విద్యార్థులకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. వేసవిలో ప్రత్యేకంగా కరాటేలో మెలకువలు నేర్చుకొని పరిణితి సాధించి జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో గజ్వేల్‌కు మంచి పేరు తీసుకురావాలన్నారు. బాల బాలికలకు స్వీయ రక్షణ కొరకు కరాటే ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లా బాలల సంక్షేమ సమితి సభ్యుడు దేశబోయిన నర్సింలు మాట్లాడుతూ బాల బాలికలు విద్యతోపాటు అన్ని రంగాలలో నైపుణ్యాన్ని కలిగి ఉండాలని, ప్రస్తుత సమాజంలో విద్యార్థినిలకు ఎదురయ్యే సమస్యలను ఎదుర్కోవడానికి కరాటే శిక్షణ ఎంతో అవసరమన్నారు. తల్లిదండ్రులు వారిని ప్రోత్సహించాలని సూచించారు. సిద్దిపేట జిల్లా కరాటే అసోసియేషన్ కార్యదర్శి నరేష్ మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు ప్రత్యేక శిబిరం తరగతులు ఉంటాయని, ఈ అవకాశాన్ని విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు ఎన్‌సి.సంతోష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

**ములుగు, మే 2 (ప్రభాతవార్త):** కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సందుగారి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ములుగు మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం సర్పంచ్ వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు సందుగారి నరసింహారెడ్డి ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, వైద్యులతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం కంటి పరీక్షలు చేయించుకున్న గ్రామస్తులకు కంటి అద్దాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సిఈఐఆర్ టెక్నాలజీతో మొబైల్‌ఫోన్ స్వాధీనం

**గజ్వేల్, మే 2 (ప్రభాతవార్త):** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్‌ను సిఈఐఆర్ టెక్నాలజీ ద్వారా కనుక్కొని ఎక్కడ ఉన్నా స్వాధీనం చేసుకోవచ్చని గజ్వేల్ సిఐ వీరప్రసాద్ తెలిపారు. గత వారం రోజుల క్రితం గజ్వేల్ పట్టణానికి చెందిన చిక్కుడు యాదగిరి తన మొబైల్ ఫోన్‌ను స్థానిక సమీకృత మార్కెట్ పరిసరాల్లో పోగొట్టుకోగా గజ్వేల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు వెంటనే సిఈఐఆర్‌లో అప్‌లోడ్ చేసి ఫోన్ ఎక్కడ ఉన్నదో కనుక్కొని స్వాధీనం చేసుకున్నారు. అట్టి ఫోన్‌ను మంగళవారం చిక్కుడు యాదగిరికి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిఐ వీరప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐడి పార్టీ యాదగిరి తదితరులు ఉన్నారు.

## కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన జెడ్పీటీసీ

**వెల్దుర్తి, మే2 ప్రభాతవార్త:** మండల పరిధిలోని అందుగులపల్లి గ్రామంలో మంగళవారం రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధత్వాన్ని పారద్రోలేందుకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి పరీక్షలు చేయించుకొని ఉచితంగా అద్దాలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి యాదమ్మ, డాక్టర్ శిరీష, అంజాగౌడ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగు శిబిరం ప్రారంభం

**కౌడిపల్లి, మే 2, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా గర్భిణీల ప్రసవాలు, దీర్ఘకాలిక వ్యాధులకు ప్రైవేట్ వైద్యంకు దీటుగా ప్రభుత్వ వైద్యం అందిస్తున్నట్లు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సార రామాగౌడు పేర్కొన్నారు. మంగళవారం భుజిరంపేట గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట కంటి వెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ముందుగా కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించిన తర్వాత సర్పంచ్ నాయికోటి వనజ శ్యాం సుందర్ రావు అధ్యక్షత సమావేశాని కొనసాగింది. ఈ సందర్భంగా సార రామాగౌడ్ మాట్లాడుతు కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి అద్దాలను ఉచితంగా పంపిణీ చేస్తారన్నారు. కార్యక్రమంలో ఈయనతో పాటు ఎంపిపి రాజు నాయక్, ఎంపిడిఓ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు యాదగౌడు, శ్రీనివాస్ రావు, నాయికోటి లింగం, నాయికోటి శ్యాం సుందర్‌రావు, అమర్ సింగ్ రాథోడు, డాక్టర్ సృజన, కంటి వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ స్థాయికి ఎదిగిన వర్గల్ శ్రీవిద్యాధరి క్షేత్రం

**వర్గల్, మే 2 (ప్రభాతవార్త):** భక్తుల ఇలవేల్పుగా ప్రసిద్ధికెక్కిన వర్గల్ శ్రీ విద్యాధరి క్షేత్రంకు జాతీయ స్థాయి భోగ్ గుర్తింపు రావడానికి వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి శ్రమ, పట్టుదలే కారణమని ఆలిండియా వైశ్య ఫెడరేషన్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సంతోష్ గుప్త, గజ్వేల్ ట్రేడర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్త, ప్రజ్ఞాపూర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సూర ఆంజనేయులుగుప్తలు పేర్కొన్నారు. వర్గల్ క్షేత్రానికి ప్రతిష్టాత్మకమైన భోగ్ గుర్తింపుతోపాటు ఆయన జన్మదినంను పురస్కరించుకొని వైశ్య ప్రముఖులు మంగళవారం ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వల్ప వ్యవధిలోనే వర్గల్ పుణ్యక్షేత్ర మహత్యం నలు దిశలా వ్యాపించడంతో పాటు గొప్ప ఆధ్యాత్మిక క్షేత్రంగా విలసిల్లుతుందని స్పష్టం చేశారు. అలాగే ప్రతినిత్యం ఆలయానికి వచ్చే వేలాది మంది భక్తులకు పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించడం గొప్ప విషయమని ఈ ఘనత చంద్రశేఖరశర్మ సిద్ధాంతికే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య సంఘం ప్రముఖులు శ్రీనివాస్‌గుప్త, కైలాస ప్రభాకర్‌గుప్త, నాగేందర్‌గుప్త, సంపత్‌గుప్త, ఆలయ కమిటీ సభ్యులు గంగిశెట్టి సుధాకర్‌గుప్త, గుడాల శేఖర్ పాల్గొన్నారు.

## ద్వాదశ జ్యోతిర్లింగేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే దంపతుల పూజలు

**పెద్దశంకరంపేట, మే 2 ప్రభాతవార్త:** పెద్దశంకరంపేట పట్టణ శివారులోని ద్వాదశ జ్యోతిర్లింగేశ్వర ఆలయంలో మంగళవారం నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి, జయశ్రీ దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ద్వాదశ జ్యోతిర్లింగేశ్వర ఆలయం ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శాతి పాఠము, రుద్ర హవనం, మూలమంత్ర హవనములు, దాన్యాది వాసము, పూలపుష్ప, ఆదివాసారంగ హోమములు వేద బ్రాహ్మణ పండితుల మంత్రోశ్చరణల మధ్య అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తొగుట ఆశ్రమ పీఠాధిపతి మాధవానంద సరస్వతి స్వామి హాజరై పూజలు నిర్వహించి భక్తులకు ప్రవచనాలు బోధించి తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యనరకమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీ పంతులు, ఆలయ కమిటీ సభ్యులు కందుకూరి నర్సింలు, కొత్త ప్రభులు, దాదిగారి గంగాధర్, గడ్డం వెంకటేశం, మల్లేశం, రవీందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకుంటాం.. అధైర్యపడొద్దు

### -ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి

**వెల్దుర్తి, మే2 ప్రభాతవార్త:** మండలంలో సోమవారం రాత్రి వడగండ్ల వాన కురవడంతో చర్లపల్లి తండా, శేరిలా, మాసాయిపేట మండలంలోని అచ్చంపేట, హకీంపేటలతో పాటు పలు గ్రామాల్లో చేతికి అందివచ్చిన వరి పంట నేల రాలడంతో రైతులు బోరున విలపిస్తున్నారు. ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి మంగళవారం మండలంలో పర్యటించి చర్లపల్లి తండా, శేరిలా గ్రామాల్లో అకాల వడగండ్ల వానతో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వడగండ్ల వానతో ధాన్యం నేల రాలిందని, రైతులు అధైర్య పడవద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఏ రైతు చూసినా బోరున విలపిస్తూ ఆదుకోవాలంటూ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలను వేడుకున్నారు. అలాగే తడిచిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు.కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు నరేందర్‌రెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అశోక్‌రెడ్డి, ఎంపీడీవో వెంకటలక్ష్మమ్మ, వ్యవసాయ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.



దెబ్బతిన్న పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి

# కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల సమ్మె



మర్కుక్‌లో సమ్మె చేస్తున్న పంచాయతీ కార్యదర్శులు

**మర్కుక్, మే 2 (ప్రభాతవార్త):** తమపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యాన్ని విడనాడి డిమాండ్లను పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నుండి నిర వధిక సమ్మెకు దిగారు. 2018 అక్టోబర్ 10న తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా జరిగిన పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియమితులయ్యారు. జిల్లాలో 499 గ్రామపంచాయతీలకు గానూ 363 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా నియామకమై విధుల్లో కొనసాగుతున్నారు. మూడేళ్ళ ప్రొబెషనరీ పిరేడ్‌తో నెలకు రూ.15వేల వేతనంతో పనిచేస్తూ ఏనాటికైనా ఉద్యోగం క్రమబద్ధీకరణ అవుతుందనే ఆశతో విధుల్లో కొనసాగారు. గ్రామాల్లో ప్రభుత్వపరంగా చేపట్టే అన్ని కార్యక్రమాల్లో పాలు పంచుకుంటూ గ్రామాలకు అవార్డులు, రివార్డులు రావడంలో వీరి శ్రమ అంతా ఇంతా కాదు. మూడేళ్ళ గడువు పూర్తి కాగానే ప్రభుత్వం మరో ఏడాది ప్రొబెషనరీ పెంచుతూ నిర్ణయం తీసుకోవడంతో వారి ఆశలు అడియాశలయ్యాయి. ఈ ఏడాది ఏప్రిల్ 11తో గ్రామకార్యదర్శుల పదవీ కాలం నాలుగేళ్ళు పూర్తయింది. దీంతో తమను క్రమబద్ధీకరిస్తూ నాలుగేళ్ళ ప్రొబెషనరీ పూర్తయిన కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 13న రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె నోటీసులు అందజేశారు. ఈ మేరకు అధికారికంగా ఏర్పాటుచేసిన వాట్సాప్ గ్రూపు నుండి స్వచ్ఛందంగా బయటకు వచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. శుక్రవారం నుండి నిరవధిక సమ్మెను ప్రారంభించారు.

**కొరవడిన భద్రత...**

పంచాయతీ కార్యదర్శులు ఉద్యోగం చేస్తున్న సమయంలో ఏదైనా ప్రమాదాల భారిన పడి మరణిస్తే ప్రభుత్వం అందజేసే ప్రయోజనాలు అందకుండా పోతున్నాయి. ఉద్యోగంలో చేరినప్పుడు ప్రొబెషనరీ పిరేడ్ మూడేళ్ళు అని చెప్పిన ప్రభుత్వం ఆ తర్వాత మరో ఏడాది పొడిగించింది. దీంతో ఈనెల 11వ తేదీన సర్వీస్ పూర్తయిన కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాల్సివుంది. కొందరు ప్రమాదాల భారిన పడి, మరికొందరు పనివత్తిడి తట్టుకోలేక ఇతరత్రాకారణాలతో మరణిస్తే ఎలాంటి ప్రయోజనం అందకపోవడంతో ఆ కుటుంబాలు దిక్కు లేనివారిగా మిగిలిపోయాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఔట్‌సోర్సింగ్ విధానాన్ని ఎత్తివేసి తమకు కూడా జూనియర్ కార్యదర్శులుగా పరిగణించి ప్రభుత్వం కల్పించే ప్రయోజనా లను అందించి ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

**ప్రధాన డిమాండ్‌లు ఇవే...**

జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేస్తూ జిఓ విడుదల చేయాలి. గడిచిన నాలుగు సంవత్సరాల ప్రొబెషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలి. ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు అందరినీ జిపిఎస్‌లుగా ప్రమోట్ చేస్తూ పనిచేసిన కాలాన్ని ప్రొబెషన్ పిరేడ్‌లో భాగంగా పరిగణించాలి. వారిని కూడా రెగ్యులర్ చేయాలి. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల కేడర్ స్టెంత్‌ను నిర్ధారించి ప్రకటించాలి. మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలి. అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలి. 317 జిఓ వల్ల నష్టపోయిన కార్యదర్శులకు న్యాయం చేయాలి. పరస్పర బదిలీలు, స్పౌజ్ బదిలీలకు అవకాశం కల్పించాలి.

**తక్షణమే క్రమబద్ధీకరించాలి**

ఏనాటికైనా ఉద్యోగం ఎగ్యులరైజ్ అవుతుందన్న ఆశతో ప్రభుత్వం చెప్పిన పనులన్నీ చేస్తున్నాం. గ్రామాల్లో అభివృద్ధిని పరుగులు పెట్టించి పంచాయతీలకు అవార్డులు, రివార్డులు తెస్తున్నాం. ఈనెల 11 నాటికి ఉద్యోగంలో చేరి నాలుగేళ్ళు అవుతుంది. రెగ్యులర్ చేయాల్సిన ప్రభుత్వం పనిభారం మోపడం సరికాదు. తక్షణమే నాలుగేళ్ళ ప్రొబెషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలి.

**IN THE COURT OF THE HON'BLE FAMILY COURT CUM IV ADDITIONAL DISTRICT JUDGE : SANGA REDDY DISTRICT : AT : SANGA REDDY**
**O.S.No. 157 of 2021**

Between:
**Smt. Veera Sunita** ...Plaintiff
AND
**Sri Goundla Vishnu and others** ...Defendants

To
1. **Sri Goundla Vishnu,** S/o Goundla Sathyanarayana, Aged about 41 Years, Occ: Business, R/o H.No.2-13, Ameenpur Village, Ameenpur Mandal, Sanga Reddy District, Telangana-502032. (D-1)
2. **Smt. Kallem Suchitha,** W/o Late K. Srinivas Reddy, Aged 33 Years, Occ: Household, R/o H.No.3-41, Pati Village, Patancheru Mandal, Sangareddy District, Telangana. (D-2)
3. **Kum. Kallem Rana Rashwitha,** D/o Late K. Srinivas Reddy, Aged 11 Years, Minor, Occ: Student, R/o H.No.3-41, Pati Village, Patancheru Mandal, Sangareddy District, Telangana. (D-3)
4. **Kum Kallem Rana Ranvitha,** D/o Late K. Srinivas Reddy, Aged 7 Years, Minor, Occ: Student, R/o H.No.3-41, Pati Village, Patancheru Mandal, Sangareddy District, Telangana. (Defendant Nos.3 and 4 are minors and are represented by their Natural Mother and Guardian Defendant No 2) (D-4)
5. **Sri Midde Rajendar Reddy,** S/o Narsimha Reddy, Aged about 33 years, Occ: Private Employee, R/o. 3-39, Pati, Patighanpur, Patancheru, Sangareddy District, Telangana. (D-5)

Take notice that the Plaintiff filed the above suit **O.S.No.157 of 2021** on the file of the Family Court Cum IV Additional District Judge: Sanga Reddy District : At Sanga Reddy for Specific performance against you. The said suit stands posted to **07.06.2023** for your appearance before the Family Court Cum IV Additional District Judge : Sanga Reddy District : At Sanga Reddy at 10:30 A.M. By person or through your counsel failing which the matter will be decided as per law.

(BY ORDER OF THIS HON'BLE COURT)
**Sd/- M/s M.V. DURGA PRASAD**
**KEPA SRINIVASARAO**
**ADVOCATES**
Plot No.332-B, Road No.82, Adj. Ramanaidu Studios, Jubilee Hills, Hyderabad-96.
**Counsel for the Plaintiff**



మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

**జహీరాబాద్, మే 2, ప్రభాతవార్త:** పట్టణంలోని మార్కెట్ కమిటీ యార్డు లో మంగళవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, ఇప్పెపల్లి సొసైటీ చైర్మన్ దాసర మచ్చందర్‌తో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులకు మొక్కజొన్న పంటలను అమ్ముకోకుండా కొనుగోలు కేంద్రంలో విక్రయించుకుని గిట్టుబాటు ధరను అందుకుని ప్రయోజనం పొందాలన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న ను కొనుగోలు చేస్తూ రూ. 1962 గిట్టుబాటు ధరను రైతులకు చెల్లిస్తున్నా మన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యులు మహ్మద్ తన్వీర్, ఎస్‌సి, ఎస్టీ విజిలెన్స్ సభ్యులు బంటు రామకృష్ణ, బిఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు యంజి రాములు యాదవ్, సయ్యద్ మోహియోద్దిన్, నాయకులు మిథున్‌రాజ్, ప్రభు పాటిల్, తట్టు నారాయణ, పర్వేజ్, బండి మోహన్, శ్రీకాంత్, సత్యం ముదిరాజ్, శివప్ప, ఇప్పెపల్లి సొసైటీ డైరెక్టర్‌లు, నాయకులు, వ్యవసాయ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## కందిలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



కందిలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

**కంది, మే 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో మంగళవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు. కంది పిఏసిఎస్ ఆధ్వర్యంలో ప్రారంభమైన వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సొసైటీ చైర్మన్ దొడ్ల ప్రభాకర్‌రెడ్డి సూచించారు. కొనుగోలు కేంద్రానికి తరలించిన ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2060, కామన్ గ్రేడ్‌కు రూ.2040 అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో డిసిఓ అధికారి కవిత, సర్పంచ్ విమల వీరేశం, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి, నాయకులు ఖాజాఖాన్, మధుసూదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రైతులు, బిఆర్‌ఎస్ నాయకులు,

## అన్ని మతాల సారాంశం ఒక్కటే : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, మే 2, ప్రభాతవార్త:** అన్నిమతాల సారాంశం ఒక్కటే అని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎల్‌ఐజి కాలనీలో ఫెయిర్ టెంపుల్ చర్చి వార్షికోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై చర్చిలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ క్రైస్తవుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు ఆదర్శ్‌రెడ్డి, నగేష్ యాదవ్, పరమేష్ యాదవ్, పృథ్విరాజ్, పాస్టర్ ప్రశాంత్, చర్చి ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎంఐజి కాలనీలో పబ్లిక్ కాంటాక్ట్

### -సమస్యలను అడిగి తెలుసుకున్న కార్పొరేటర్

**రామచంద్రాపుం, మే 2, ప్రభాతవార్త:** భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి కాలనీలో మంగళవారం కార్పొరేటర్ సింధుఆదర్శ్‌రెడ్డి అధికారుల తో కలిసి పబ్లిక్ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. కాలనీలో శిథిలావస్థ లో ఉన్న విద్యుత్ స్థంబాలను మార్చడం, వీధిలైట్లు వేయడం, దోమల బెడదా నివారణకు రెండుమార్లు పిచికారి చేయాలని ప్రజల కోరిక మేరకు కార్పొరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డి అధికారులకు సూచించారు. డ్రైనేజి పైప్ లైన్‌లో మ్యాన్ హోల్స్‌ను మూయడం, ఎత్తు పెంచడం, మెయిన్‌హోల్ కవర్స్ లేనిచోట బిగించడం, అదనపు మ్యాన్‌హోల్స్ కట్టించాలని, పార్కు లో చెట్టు పెరిగిన కొమ్మలు కత్తిరించడం పనులు చేయాలని సూచించారు. సిసిరోడ్డు ప్యాచ్‌వర్క్ పనులు చేయాలని, రోడ్డుకు ఇరువైపుల ఉన్న మట్టిని తొలగించాలన్నారు. కార్యక్రమంలో ఏఈ ఇన్‌చార్జి చంద్రశేఖర్, విద్యుత్ ఏఈ బాలకృష్ణ, జలమండలి అధికారి నాయకత్, జిహెచ్‌ఎంసి ఎలక్రికల్ సూపర్‌వైజర్ బాబు, యుబిడి సూపర్‌వైజర్ రాజు, వేణు, ఎంతమాలజీ సిబ్బంది డివిజన్ అధ్యక్షులు బూన్, సర్కిల్ మహిళ అధ్యక్షురాలు రాణి యాదవ్, శ్రీదేవి, శ్రీలత, సుధ, కాలనీ అధ్యక్షులు రాజు, డైరెక్టర్లు రాములు, రాధాకృష్ణ, అనసపూర్ణమ్మ, సత్యవతి దేవి తదితరులు పాల్గొన్నారు.

## ముదిమాణిక్యంలో కంటి వెలుగు ప్రారంభం

**పుల్కల్, మే 2, ప్రభాతవార్త:** మండలంలోని ముదిమాణిక్యం గ్రామం లో మంగళవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్న రెండవ విడత కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి అధ్యక్షులు చైతన్య విజయభాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సంరద్భంగా ఎంపిపి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ శిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు కండ్ల సమస్యలతో సతమతమవకూడదన్న సదుద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం గ్రామాల్లోనే శిబిరాలు నిర్వహించి ఉచితంగా పరీక్షలు, అవసరమైన వారికి కండ్ల అద్దాలు, శస్త్ర చికిత్సలు ఉచితంగానే చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరుణ యాదగిరి, ఉప సర్పంచ్ చంద్రరెడ్డి, నాయకులు, గ్రామస్థులు మాణిక్యరెడ్డి, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ. 1 లక్ష విరాళం

**సదాశివపేట, మే 2, ప్రభాతవార్త:** మండలంలోని కోనాపూర్ గ్రామంలో శ్రీవీరహనుమాన్ ఆలయ పునర్నిర్మాణానికి బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, పిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ పులిమామిడి రాజు మంగళవారం 1 లక్ష రూపాయల విరాళాన్ని అందచేశారు. గ్రామానికి చెందిన ఆలయ నిర్మాణ కమిటీ బాధ్యులు పులిమామిడి రాజును మర్యాద పూర్వకంగా కలుసుకుని ఆలయ నిర్మాణ పనులు నిధులు లేక మధ్యలో ఆగిపోయినట్లు రాజు దృష్టికి తేగా స్పందించిన రాజు అప్పటికి అప్పుడు 1 లక్ష రూపాయల విరాళాన్ని అందచేశారు.



ఆలయ నిర్మాణానికి 1లక్ష రూపాయల విరాళం అందచేస్తున్న రాజు



మనూర్‌లో సమ్మె నిర్వహిస్తున్న పంచాయితీ కార్యదర్శులు



నాగల్‌గిద్దలో సంఘీభావం తెలుపుతున్న టిపిసిసి ఉపాధ్యక్షుడు

# కొనసాగుతున్న పంచాయతి కార్యదర్శుల సమ్మె

**మనూర్, మే 2, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిర్వహిస్తున్న శాంతి యుత నిరవధిక సమ్మె మంగళవారంతో 5వ రోజుకు చేరుకుంది. మంగళవారం కార్యదర్శులు చేపట్టిన నిరవధిక సమ్మె శిబిరానికి టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి చేరుకుని కార్యదర్శులకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ ఓపిఎస్‌లను జెపిఎస్‌లుగా కన్వర్ట్ చేసి వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. సీనియర్ అసిస్టెంట్ పే స్కేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు బ్రహ్మానందరుఎడ్డి, శేరి రాజు, నర్సింలు, సర్పంచ్‌లు బోజిరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పండరిరెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు నర్సింలు, తాలుకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శంకర్, ఎస్‌సి సెల్ అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**నాగల్‌గిద్దలో...**

**నాగల్‌గిద్ద, మే 2, ప్రభాతవార్త:** న్యాయమైన డిమాండ్ల సాధన కోసం శాంతియుతంగా నిరవధిక సమ్మె చేపడుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు టిపిసిసి ఉపాధ్యక్షులు డాక్టర్ సంజీవరెడ్డి మంగళవారం సంఘీభావం తెలిపారు. నాగల్‌గిద్దలో నిర్వహిస్తున్న సమ్మె శిబిరానికి సంజీవరెడ్డి చేరుకుని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సంజీవరెడ్డి మాట్లాడుతూ కార్యదర్శుల ప్రొబేషనరీ కాలం ముగిసినా రెగ్యూలర్ చేయకపోవడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బోజిరెడ్డి, నాయకులు గుండే రావు, అనిత్ పాటిల్, పండరెడ్డి నర్సింలు, పొందులాల్, కార్యదర్శులు పాల్గొన్నారు.



హత్నూరలో వంటవార్పు చేస్తున్న దృశ్యం

**హత్నూరలో...**

**హత్నూర మే 2, ప్రభాతవార్త:** మండలంలోని వివిధ గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యాదర్శులు చేపట్టిన శాంతియుత నిరవదిక సమ్మె మంగళవారం ఐదవ రోజుకు చేరింది. మండల పరిషత్ కార్యలయం ఆవరణలో చేపట్టిన దీక్షలో జూనియర్ పంచాయతీ కార్యాదర్శులు పాల్గొని వంటవార్పు చేసి నిరసన తెలిపారు. న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు ఈ సందర్బంగా కోరారు. తమను రెగ్యులరైజ్ చేయడానికి సిఎం ఇచ్చిన హామీని ఆమలుచేయాలని వారు డిమాండ్ చేశారు. న్యాల్‌కల్ మండలం రాజోల పంచాయతీ కార్యదర్శి ఆకాల మరణానికి చింతిస్తూ సంతాపం తెలిపారు. అతని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యాక్రమంలో సంఘం అధ్యక్షులు హరికిషన్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు స్వేతా 25మంది జూనియర్ పంచాయతీ కార్యాదర్శులు పాల్గొన్నారు.



బర్దీపూర్‌లో కొనసాగుతున్న అభయాంజనేయస్వామి హోమాలు

## వైభవంగా అభయాంజనేయస్వామి ప్రతిష్టాపన ఉత్సవాలు

### -నేడు ఆలయంలో స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**ఝరాసంగం, మే 3, ప్రభాతవార్త:** మండలంలోని బర్దీపూర్ గ్రామంలో శ్రీ అభయాంజనేయస్వామి పున ప్రతిష్టాపన ఉత్సవ కార్యక్రమాలు వైభవంగా మంగళవారం ప్రారంభం అయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం గణపతి పూజ, అవాహికపూజ, మంపారాధన నూతన విగ్రహాలకు జలాధి వాసం, శ్రీ గణపతి సుబ్రహ్మణ్య స్వామి, అభయాంజనేయస్వామి మూల మంత్రంతో యజ్ఞం, యంత్రాలకు అభిషేకం, మమా మంగళహారతి పూజా కార్యాక్రమాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. బుధవారం అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహించనున్నట్లుర నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రతిష్టాపన పూజా కార్యక్రమాలు ఆయా ఆశ్రమాల పీఠాధిపతులు, మహార్షుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నమన్నారు.

## 16వ రోజుకు చేరిన వివోఏల సమ్మె

**ఝరాసంగం, మే 2, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలోని ఇందిరా క్రాంతి పథకం కార్యాలయ ఆవరణలో వివోఏలు నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె మంగళవారంతో 16వ రోజుకు చేరుకుంది. తమ న్యాయమైన 9 డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని వివోఏలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివోఏలు పద్మరాణి, నిగమ్మ, ఖాజా మియా, వసంత, రాజు పాటిల్, సిద్ధప్ప, ముహమ్మద్, మల్లికార్జున్, సిరాజోద్దిన్, సంధ్యారాణి, ఫారిన బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఐకెపి కేంద్రాన్ని పరిశీలించిన ప్రత్యేక అధికారి

**పాపన్నపేట, మే 2, ప్రభాతవార్త:** మండలంలోని పొడ్చెన్‌పల్లి ఐకెపి కేంద్రాన్ని మండల ప్రత్యేకాధికారి భీమయ్య మంగళవారం సందర్శించారు. పాపన్నపేటలోని వ్యవసాయ కార్యాలయాన్ని పరిశీలించారు. వ్యవసాయ కార్యాలయంలో పంట నష్టం వివరాలను డాటా ఎంట్రీని తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఏపియం సాయిలు, ఏఈఓ రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శప్రాయుడు అంబేద్కర్

### ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డి



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి తదితరులు

**శివ్వంపేట, మే 2 ప్రభాతవార్త:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అందరికీ ఆదర్శ ప్రాయుడని నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. శివ్వంపేట మండలం చెన్నాపూర్ గ్రామంలో మాల మహానాడు కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని వారు మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి సర్పంచి బోళ్ల భారతి భిక్షపతి అధ్యక్షతన వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. సునితాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నడిబొడ్డున సచివాలయం నిర్మించి దానికి అంబేద్కర్ పేరు పెట్టడం గొప్ప విషయంగా ఆమె అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచి ప్రభాకర్‌రెడ్డి, జీఎంఎం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పోతరాజ్ బాబురావు, మండలశాఖ అధ్యక్షులు సామల చంద్రయ్య, మండలపరిషత్ కోఆప్షన్ సభ్యులు లాయక్, ఎంపీటీసీ సభ్యులు దశరథ, సులోచన ధర్మారెడ్డి, మర్రి సత్తిరెడ్డి, ఆకుల చిన్న యాదయ్య, ఆకుల కొమురయ్య, వాకిటి వీరారెడ్డి, మామిడి నర్సారెడ్డి, మన్నె నర్సింలు, రవియాదవ్, మర్రి మహేందర్‌రెడ్డి, పొనగారి వెంకటేష్, బీఆర్‌ఎస్ పార్టీ కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరి వీరేశం, విగ్రహ ధాత ఆకుల లావణ్య కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిభిరం ప్రారంభం...

**శివ్వంపేట, మే2 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో మంగళవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచి స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, రాష్ట్ర మహిళా కమీషన్ చైర్ పర్సన్ సునితా లక్ష్మారెడ్డిలు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజల సంక్షేమం కోసమే కేసీఆర్ ప్రభుత్వం వినూత్న పథకాలు ప్రవేశపెడుతుందని వారు గుర్తు చేశారు. ప్రజలందరూ బాగుంటేనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని వారు అన్నారు. వైద్యశాఖ సిబ్బంది అన్ని గ్రామాల్లో అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తారని వారు సూచించారు.



ఏడుపాయల హుండీని లెక్కిస్తున్న దృశ్యం

## దుర్గమ్మ ఆదాయం రూ. 50 లక్షలు

**పాపన్నపేట, మే 2, ప్రభాతవార్త:** మండలంలోని ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ హుండీ ఆదాయం 50లక్షల 26వేల 604 రూపాయలు వచ్చినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంటన కమీషనర్ వివరాజ్, ఇన్స్‌పెక్టర్ రంగారావు, ఇఓ సార శ్రీనివాస్, ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్‌లు వెలిపారు. మంగళవారం ఆలయ ఆవరనలోని గోకుల్ షెడ్‌లో శ్రీభ్రమరాంబికా సేమ సమితి ఆధ్వర్యంలో 70 రోజులు అమ్మవారికి భక్తులు సమర్పించుకున్న హుండీని లెక్కించారు. కార్యక్రమంలో శ్రీ భ్రమరాంబికా సేమ సమితి సభ్యులు సునితారెడ్డి, ఆలయ కమిటి బాధ్యులు మనోహర్ మోహన్‌రావు, వెంకటేశం, పెంటయ్య, సాయిలు, యాదయ్య, బాగారెడ్డి, చక్రపాణి, నాగభూషణం, సిద్దయ్య, కిషన్, ఆలయ సిబ్బంది మధుసూదన్, లక్ష్మీనారాయణ, ప్రతాప్‌రెడ్డి, రవి, నర్సింలు, యాదగిరి, మహేష్, నరేష్, సూర్య శ్రీనివాస్, శ్రీనివాస్‌శర్మ, శంకర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిపై అసత్య ప్రచారం తగదు

### బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు

**పెద్దశంకరంపేట, మే 2 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిపై అసత్య ప్రచారాన్ని మానుకోవాలని బీఆర్‌ఎస్‌పార్టీ మండల అధ్యక్షులు మురళీపంతులు, ఎంపీపీ జంగం శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిపై దుష్ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. గతంలోనూ ఇదేవిధంగా అసత్య ప్రచారాలు చేసినప్పటికీ ఎమ్మెల్యేగా భూపాల్ రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందారని గుర్తు చేశారు. సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో టికెట్ రాదంటూ కొందరు దుష్ప్రచారం చేయడం పట్ల వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం ప్రజల మధ్యన ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథకంలో పరుగులు పెట్టిస్తున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొంది హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. అసత్య ప్రచారాలను ఎవరైనా సోషల్ మీడియా గ్రూపుల్లో ఫార్వర్డ్ చేసే వారిపై కూడా చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని ఈ సందర్బంగా వారు హెచ్చరించారు. అదేవిధంగా భూపాల్‌రెడ్డిపై అసత్య కథనాలను ప్రచారం చేస్తున్న ఒక యూట్యూబ్ ఛానల్‌పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మీ రమేష్, రైతుబంధు అధ్యక్షులు సురేష్‌గౌడ్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు దత్తు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు

## సైకిల్ మోటారును ఢీకొన్న కారు.. వ్యక్తి మృతి

**న్యాల్‌కల్, మే 2, ప్రభాతవార్త:** మండలంలోని గంగ్వార్ గ్రామ శివారులో సైకిల్ మోటారును కారు ఢీ కొన్న సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఎస్ఐ వినయ్‌కుమార్ పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... కర్నాటకలోని బీదర్ జిల్లా యాకత్‌పూరాకు చెందిన అబ్దుల్ సమద్ (55) గంగ్వార గ్రామ శివారులో సాహెబ్ వద్ద మనవడిని ఆరోగ్య బాగుండటం తేదని చూపించుకునేందుకు ఉదయం 10 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనంపై వచ్చి తన కూతురు, మనవడిని సాహెబ్ వద్ద దించి చౌరస్తాలో టిఫిన్ తెచ్చేందుకు సైకిల్‌మోటారుపై వెళ్లి టిఫిన్ తీసుకునివచ్చేందుకు సాహెబ్ వద్దకు తిరిగి వస్తుండగా ఎదరుగా బీదర్ నుంచి జహీరాబాద్ వైపు వెళుతున్న కారు (టిఎస్ 07ఎఫ్‌కె 2853) ఢీకొంది. ప్రమాదంలో గాయాలకు గురైన అబ్దుల్ సమద్‌ను ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలిస్తుండగా తిరిగిరాని లోకాలకు చేరిపోయాడన్నారు. మృతుడికుమారుడు మహమ్మద్ ఇలాయాజన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రకటించారు.

## చికిత్స పొందుతూ గాంధీలో యువకుడి మృతి

**పుల్కల్, మే 2, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదానికిగురై గాంధీ ఆసుపత్రిలో చికిత్స అందుకుంటూ ఓ యువకుడు మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. ఎస్ఐ కథనం ప్రకారం నారాయణఖేడ్ పట్టణానికి చెందిన సంతపురం సందీప్‌గౌడ్ (18) హైద్రాబాద్‌లో ఏప్రిల్ 24న జరిగిన ఐపిఎల్ క్రికెట్ మ్యాచ్‌ను తిలకించేందుకు నారాయణఖేడ్ నుంచి వెళ్లి క్రికెట్ చూసి తిరిగి నారాయణఖేడ్‌కు వస్తున్న తరుణంలో ఏప్రిల్ 25న తెల్లవారు జాము 5 గంటల ప్రాంతంలో చౌటకూరు మండల పరిధిలోని సుల్తాన్‌పూర్ గ్రామ శివారులో సైకిల్‌మోటారుపై నుంచి కింద పడగా తలకు బలమైన గాయం అయింది. క్షతగాత్రుడిని 108లో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీలో చికిత్స అందుకుంటూ సోమవారం సాయంత్రం తిరిగిరాని లోకానికి చేరిపోయాడన్నారు. మృతుడి కుటుంబ సభ్యులు విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.



షేఖ్ ఫెరోజ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

## జేఈఈ మెయిన్‌లో అర్హత సాధించిన ఫేరోజ్‌కు సన్మానం

**జహీరాబాద్, మే 2, ప్రభాతవార్త:** మండలంలోని అల్గోల్ మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాల సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ విద్యార్థి షేఖ్ ఫెరోజ్ జేఈఈ మేయిన్స్‌లో 92.96 శాతం మార్కులతో అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ కెఎస్ జమీల్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జేఈఈ మెయిన్స్‌లో అర్హత సాధించిన విద్యార్థికి కళాశాలలో పూలమాలలు, శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. షేఖ్ ఫెరోజ్‌కు వరంగల్‌లోని నీట్‌లో సీటు ఖాయమన్నారు. అడ్వాన్స్ ద్వార ఐటీలో సైతం విజయం సాధిస్తాడని ఆశాభావం వ్యక్తం చేశారు. త్రివిధ దళాలలో చేరుటకు జరుగు ఎన్‌డిఏ ఎస్‌ఎస్‌బి ఇంటర్వ్యూలో సైతం అర్హత సాధించాడన్నారు. తన విషయం తన తల్లికి అంకితం చేస్తున్నట్లు విద్యార్థి ప్రకటించారు. కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ ఆర్‌ఎల్‌సి డాక్టర్ డి నర్సింహా, విజిలెన్స్ అధికారి గౌస్ పాషా, ప్రభువరంతో పాటు మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ జె రాములు, డిప్యూటీ వార్డెన్ సంయోద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ మక్సూద్ ఆహ్మద్, జూనియర్ అసిస్టెంట్ ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తెలు, మెట్టెలు అందచేసిన పిఎంఆర్ యువసేన

**సదాశివపేట, మే 2, ప్రభాతవార్త:** జహీరాబాద్ నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన పేద కుటుంబం గుడుపల్లి తల్జమ్మ బాలరాజ్‌ల కుమార్తె వివాహానికి రాజు పుస్తెలు, మెట్టెలు అందించారు. ఈ నెల 3వ తేదీన అమ్మాయి వివాహం జరుగనున్నందున మంగళవారం పిఎంఆర్ యువసేన బాధ్యులతో పుస్తెలు మెట్టెలు అందించారు.

## ఎన్ఎంఆర్ యువసేన కార్యాలయం ప్రారంభం

**రామంచద్రాపుం, మే 2, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని న్యూఎంఐజీ కాలనీలో మంగళవారం ఎంఎన్ఆర్ యువసేన కార్యాలయాన్ని బిఆర్‌ఎస్ నేత నీలం మధు ముదిరాజ్ ప్రారంబించారు. కార్యలయ ప్రారంభోత్సవాన్ని పురష్కరించుకుని ఆటోలలో ర్యాలీగా కార్యాలయానికి చేరుకుని 50 మంది ఆటో డ్రైవర్లు ఎన్ఎంఆర్ యువసేన సభ్యులుగా చేరారు. సభ్యులుగా చేరిన ఆటో డ్రైవర్లను నీలం మధు ముదిరాజ్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి సభ్యులుగా చేర్చుకున్నారు. మే డేను పురష్కరించుకుని పేద రజకులకు 8 గ్యాస్ ఐరన్ బాక్స్ (ఇస్త్రీ పెట్టెలు) అందచేశారు. ఈ కార్యక్రమంలో తలారి మధుసూదన్, రవి చారి, పాండు, అశ్విన్, అనిల్, కిరణ్, సుభాష్, సురేష్, మధుసూదన్‌చారి, శ్రీను, అశోక్, ప్రభాకర్, శ్రీధర్, శివకుమార్, సిద్ది వినాయక యూత్ సభ్యులు, రజక సంఘం సభ్యులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## 16వ రోజుకు చేరిన వివోఏల సమ్మె

**పుల్కల్, మే 2, ప్రభాతవార్త:** మండలపరిషత్ కార్యాలయంలో వివోఏలు చేపడుతున్న నిరవధిక సమ్మె మంగళవారంతో 16వ రోజుకు చేరుకుంది. ఈ సందర్బంగా వివోఏ సంఘం సంగారెడ్డి జిల్లా సలహాదారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ 16 రోజులుగా సమ్మె నిర్వహిస్తున్నా ప్రభుత్వానికి పట్టింపు లేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమను రెగ్యులరైజ్ చేయాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, నెలకు రూ. 26వేల జీతం చెల్లించాలని, రూ. 10 లక్షల సాధారణ, ఆరోగ్య భీమా సౌకర్యాలు కల్పించాలని, సెర్ప్ నుంచి ఐడి కార్డులు ఇప్పించాలని, మహిళలకు ప్రసూతి సెలవులు అమలు చేయాలని, అర్హులైన వారికి సిసిలుగా పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని, లేకుంటే సమ్మెను ఉధృతం చేయాల్సి వస్తుందన్నారు. ఈ నెల 3వ తారీఖున జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని, కలెక్టరేట్‌వద్ద వంటా వార్పు చేస్తామని లక్ష్మారెడ్డి హెచ్చరించారు. కార్యక్రమంలో వివోఏల సంఘం మండల అధ్యక్షులు కుమారి స్వప్న, బాధ్యులు మల్లేశం, శ్రీకాంత్, మల్లప్ప, సత్యనారాయణ, వివోఏలు పాల్గొన్నారు.

## ఘనంగా భవాని మాత ఆలయ వార్షికోత్సవం



భవాని మాత ఆలయానికి బోనాలతో చేరుకుంటున్న భక్తులు

**ఝరాసంగం, మే 2, ప్రభాతవార్త:** మండలంలోని కుప్పానగర్ గ్రామంలో శ్రీభవాని మాత ఆలయ వార్షికోత్సవాన్ని గ్రామస్థులు భక్తి శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఉత్సవాలను పురష్కరించుకుని గ్రామ మహిళలు తమ ఇండ్ల నుంచి బోనాలను తీసుకుని గ్రామ కూడలికి చేరుకుని గ్రామస్థులు సామూహికంగా బోనాలతో ఆలయానికి చేరకుని అమ్మవారికి సమర్పించారు. వార్షికోత్సవాన్ని పురష్కరించుకుని గ్రామం నుంచి వలస వెళ్లిన వారు, ఆత్తింటి చేరుకున్న గ్రామ ఆడపడుచుతు తమ పిల్లాపాపలతో గ్రామానికి చేరుకుని ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లక్ష్మీబాయి కేశన్న, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న అంబర్‌పేట ఎమ్మెల్యే

**పాపన్నపేట, మే 2, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవాని మాతను మంగళవారం హైదరాబాద్‌లోని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశం కుటుంబసభ్యులతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యే దంపతులను ఆలయ ఇఓ సార శ్రీనివాస్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే ఆలయంలో అర్చకులు వేద మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రాజశేఖర్ శర్మ, పార్థివ శర్మలు ఎమ్మెల్యే దంపతులకు ఆశీర్వచనాలు చేసి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఇఓ సార శ్రీనివాస్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు.



వనదుర్గామాతను దర్శించుకుంటున్న అంబర్‌పేట ఎమ్మెల్యే

## రాజోలా పంచాయతీ కార్యదర్శి మృతి

**న్యాల్‌కల్, మే 2, ప్రభాతవార్త:** మండలంలోని రాజోలా గ్రామ పంచాయతీ కార్యదర్శి చిత్తయ్య మంగళవారం ఉదయం అకాల మృతి చెందారు. చిత్తయ్య మృతి చెందినట్లు తెలుసుకున్న పంచాయతీకార్యదర్శులు, మండల పరిషత్ అధికారులు న్యాల్‌కల్‌లోని మండల పరిషత్ కార్యాలయంలో అతడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. గత సంవత్సరం జనవరిలో నల్గొండ జిల్లా నుంచి 317 జిఓ ద్వార న్యాల్‌కల్ మండలానికి చేరుకుని విధులు నిర్వహిస్తున్నారు. అందరితో కలగోలుపుగా ఉండే చిత్తయ్య గ్రామాభివృద్ధికి చిత్త శుద్ధితో అంకిత భావంతో విధులు నిర్వహించినట్లు కార్యర్థులు చిత్తయ్య సేవలను కొనియాడారు.



పంచాయతీ కార్యదర్శికి నివాళులర్పిస్తున్న దృశ్యం